**విలేఖరులు కావలెను**

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం
ప్రతి అక్షరం జనం కోసం

JANASAMUDRAM.COM

సంపుటి:05 | సంచిక:21 | గురువారం అక్టోబర్ 08, 2026 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00





## సిరిసిల్ల మున్సిపల్‌లో యాడ్స్ వసూళ్ల కలకలం!





## సర్క్యులర్‌కు విరుద్ధంగా ఫీజుల వసూళ్లపై ఫిర్యాదు

- 2024 మార్చి 18 సర్క్యులర్ ప్రకారం కొత్త యాడ్ అనుమతులు, పాత అనుమతుల పొడిగింపుపై ఆంక్షలు ఉన్నాయని ఫిర్యాదులో పేర్కొన్నారు.
- అయినా గత మూడున్నరేళ్లుగా యాడ్స్/ప్రకటనల ఫీజుల పేరుతో లక్షల్లో వసూళ్లు జరిగాయన్న ఆరోపణలు; మున్సిపల్ కమిషనర్‌కు ఫిర్యాదు.




సిరిసిల్ల | ప్రత్యేక కథనం మిగతాది 2లో

## జీఎస్ఎంఏ బోర్డు సభ్యులతో ప్రధాని మోదీ భేటీ

**సమగ్ర, సుస్థిర అభివృద్ధికి సాంకేతికత సాధనంగా మారాలి: ప్రధాని**

- సైబర్ మోసాల నియంత్రణకు సాంకేతిక పరిష్కారాలు అవసరం


2లో

ఇండియా మొబైల్ కాంగ్రెస్ (ఐఎంసీ)--2026కు ముందు, సేవా తీర్థ్‌లో గ్లోబల్ సిస్టమ్ ఫర్ మొబైల్ కమ్యూనికేషన్స్ అసోసియేషన్ (జీఎస్ఎంఏ) బోర్డు సభ్యులతో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సమావేశమయ్యారు. కేంద్ర సమాచార, ఈశాన్య ప్రాంత అభివృద్ధి శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియా, సమాచార, గ్రామీణాభివృద్ధి శాఖ సహాయ మంత్రి డాక్టర్ చంద్రశేఖర్ పెమ్మసాని, కేంద్ర ప్రభుత్వ ఉన్నతాధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.మొబైల్ రంగంలోని ఆపరేటర్లు, సంస్థలు, అనుబంధ పరిశ్రమలకు ప్రాతినిధ్యం వహించే అంతర్జాతీయ సంస్థ జీఎస్ఎంఏ. సాంకేతికత సమగ్ర, సుస్థిర అభివృద్ధికి సాధనంగా మారాలని ప్రధాని అన్నారు. సమాజంలోని ఏ వర్గమూ వెనుకబడకుండా సాంకేతికతను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం అవసరమని పేర్కొన్నారు. ముఖ్యంగా గ్లోబల్ సౌత్ దేశాల్లో డిజిటల్ సేవలు అందుబాటు ధరల్లో లభించేలా చూడాలని, చివరి అంచె వరకు సాంకేతికతను చేర్చి డిజిటల్ అంతరాన్ని పెరగకుండా నిరోధించాలని సూచించారు.అభివృద్ధి చెందుతున్న దేశాల పరివర్తనలో డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ (డీపీఐ) కీలక పాత్ర పోషించగలదని ప్రధాని తెలిపారు.

కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్‌తో చంద్రబాబు భేటీ..

## జీహెచ్‌హెచ్ ప్రాజెక్టుపై చర్చ



- నిర్మలా సీతారామన్‌తో చంద్రబాబు భేటీ.
- జీహెచ్‌హెచ్ ప్రాజెక్టుపై చర్చ.
- జిల్లాల వారీ కార్యాచరణపై సమీక్ష.
- కేంద్ర, రాష్ట్ర వాటాలపై చర్చ.
- మోదీ, అమిత్ షాతో చంద్రబాబు భేటీ కానున్నారు.
- విశాఖ మెట్రో, బీచ్ కారిడార్‌కు అనుమతులు కోరనున్నారు.

దిల్లీ: ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ తో సమావేశమయ్యారు. దిల్లీలోని కర్తవ్య భవన్-1లోని ఆర్థికశాఖ కార్యాలయంలో భేటీ అయ్యారు. గ్లోబల్ హార్టికల్చర్ హబ్ ప్రాజెక్టు ప్రారంభోత్సవానికి వచ్చి ప్రత్యేక శ్రద్ధ తీసుకున్న కేంద్రమంత్రికి సీఎం ధన్యవాదాలు తెలిపారు. గ్లోబల్ హార్టికల్చర్ హబ్ ప్రాజెక్టు (జీహెచ్‌హెచ్).. జిల్లాల వారీగా చేపట్టాల్సిన కార్యాచరణపై ఇరువురూ చర్చించారు. ఎక్స్‌టర్నల్లీ ఎయిడెడ్ ప్రాజెక్టుల్లో కేంద్ర, రాష్ట్ర వాటాలకు సంబంధించిన అంశంపైనా చర్చలు జరిపారు.

మిగతాది 2లో

## సీఈసీ రాజీనామా చేసే వరకు పోరాడతాం: సీఎం రేవంత్‌రెడ్డి


మిగతాది 2లో

- రాహుల్ ఆందోళనను అడ్డుకోవడం నిరంకుశత్వమని రేవంత్ విమర్శ.
- రాహుల్, ప్రియాంకలను కలిసేందుకు రేవంత్‌కు పోలీసుల అడ్డంకి.
- సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేసే వరకు పోరాటం.
- ఎస్ఐఆర్‌ను వెంటనే నిలిపివేయాలని డిమాండ్.
- ఈసీ ప్రజల ఓటు హక్కును హరిస్తోందని ఆరోపణ.
- ఎస్సీ, ఎస్టీ, ఆదివాసీ, మైనారిటీ ఓట్లను టార్గెట్ చేస్తున్నారని విమర్శ.

### దసరా పండుగకు 7వేల ప్రత్యేక బస్సులు: టీజీఎస్ ఆర్టీసీ


2లో

### రాహుల్ గాంధీ పోరాటానికి మద్దతుగా సంగారెడ్డిలో జగ్గారెడ్డి దీక్ష


2లో

### శ్రీవారి నవరాత్రి బ్రహ్మోత్సవాలు.. పది నిమిషాల్లో 60 వేల టికెట్ల బుకింగ్


2లో

## డిస్కమ్‌లు, ట్రాన్స్‌కో, జెన్‌కోను ప్రైవేటీకరించే ఆలోచనే లేదు: భట్టి

హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర చరిత్రలోనే విద్యుత్ డిమాండ్ అత్యధిక స్థాయికి చేరిందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. రాష్ట్రంలో విద్యుత్ వినియోగం 19,892 మెగావాట్లకు చేరిందని తెలిపారు. “20 వేల మెగావాట్ల డిమాండ్ ఉన్నా విద్యుత్ కోతలు లేకుండా సరఫరా చేస్తున్నాం. కొందరు నేతలు తప్పుడు ప్రచారంతో ప్రజలను గందరగోళపరుస్తున్నారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా.. అవసరాలకు తగ్గట్టు విద్యుత్ సరఫరా చేస్తున్నాం. డిస్కమ్‌లు, ట్రాన్స్‌కో, జెన్‌కోను ప్రైవేటీకరించే ఆలోచనే లేదు. విద్యుత్ సంస్థలను లిస్టెడ్ కంపెనీలుగా మార్చే ప్రతిపాదన లేదు. పదేళ్లు మంత్రిగా ఉన్న హరీశ్‌రావు అలా మాట్లాడటం సరికాదు.


మిగతాది 2లో

## మద్యం విక్రయాలతో ఖజానా నింపుకొంది మీరా? మేమా?: మంత్రి జూపల్లి

హైదరాబాద్: విమర్శలు చేసే ముందు వాస్తవం తెలుసుకునే ఓపిక హరీశ్‌రావుకు ఉండాలని మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. ఇటీవల హరీశ్‌రావు చేసిన వ్యాఖ్యలపై ఆయన తీవ్రంగా స్పందించారు. “శ్రీశైలం నీటిని బీర్ల ఉత్పత్తికి వినియోగిస్తామని నేను ఎక్కడా చెప్పలేదు. డిండి ప్రాజెక్టులోకి శ్రీశైలం బ్యాక్ వాటర్ తీసుకుంటే ప్రయోజనమనే చెప్పాను. ఎల్‌నినోను, మద్యం అమ్మకాలను ముడిపెట్టి రాజకీయాలు చేయడం విడ్డూరంగా ఉంది.


మిగతాది 2లో

# మహిళా వీ ఓ ఏ పై కులం పేరుతో దూషణ. దాడి

### నిందితుడు కొప్పుల అమర్‌నాథ్ అరెస్ట్ రిమాండ్‌కు తరలింపు

జన సముద్రం న్యూస్ అక్టోబర్ 7.దేవరకొండ. జిల్లా. నల్గొండ




డి ఎస్పీ. శ్రీనివాసరావు తెలిపిన వివరాల ప్రకారం
చింతపల్లి,పీ.కే. మల్లేపల్లి గ్రామంలో మహిళా విలేజ్ ఆర్గనైజేషన్ అసిస్టెంట్ (వీ ఓ ఏ )పై కులం పేరుతో దూషిస్తూ భౌతిక దాడికి పాల్పడిన ఘటనలో నిందితుడు కొప్పుల అమర్‌నాథ్‌ను దేవరకొండ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.
పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.అక్టోబర్ 2న మధ్యాహ్నం సమయంలో పీ.కే. మల్లేపల్లి గ్రామంలో మహిళా వీ ఓ ఏ విధులు నిర్వహిస్తున్న సమయంలో నిందితుడు ఆమెపై దురుసుగా ప్రవర్తించి, కులం పేరుతో దూషిస్తూ దాడికి పాల్పడినట్లు ఫిర్యాదు అందింది. బాధితురాలి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.
ఈ ఘటనపై భారతీయ న్యాయ సంహిత ( బి ఎన్ ఎస్ ), 2023తో పాటు ఎస్సి /ఎస్ టి (అట్రాసిటీస్ నిరోధక) చట్టం కింద కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. దర్యాప్తులో భాగంగా నిందితుడు కొప్పుల అమర్‌నాథ్‌ను అరెస్ట్ చేసి న్యాయస్థానంలో హాజరుపరచగా, రిమాండ్‌కు తరలించినట్లు వెల్లడించారు.
చట్టాన్ని ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు

## శరన్నవరాత్రులకు ముస్తాబవుతున్న కుంకుళ్లమ్మ ఆలయం

జనసముద్రం న్యూస్/ ఏలూరు జిల్లా/ అక్టోబర్ 7/ద్వారకాతిరుమల






ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామివారి ఆలయ ఉపాలయమైన క్షేత్ర దేవత కుంకుళ్లమ్మ అమ్మవారి ఆలయంలో ఈనెల 11 నుంచి 20 వరకు శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ ఈవో వేంద్ర త్రినాథరావు తెలిపారు.ఉత్సవాల్లో భాగంగా ఆలయంలో విద్యుత్ దీపాలంకరణ, ద్వారాలకు మరమ్మతులు శరవేగంగా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో అమ్మవారు రోజుకో అలంకారంలో భక్తులకు దర్శనమిస్తారన్నారు.
అలంకారాలు: 11న బాలా త్రిపురసుందరి, 12న గాయత్రి, 13న అన్నపూర్ణ, 14న మహాచండి, 15న లలితా త్రిపురసుందరి, 16న సరస్వతి, 17న మహాలక్ష్మి, 18న దుర్గ, 19న మహిషాసురమర్ధిని, 20న రాజరాజేశ్వరిగా దర్శనమిస్తారు. 20న సాయంత్రం 6.30 గంటలకు రథోత్సవం, 21న ఇరుముడి సమర్పణ, చండీహోమం, 22న అన్నసమారాధన నిర్వహిస్తామన్నారు.

## నరసాపురంలో నూతన ఉప ఖజానా కార్యాలయం ప్రారంభించిన ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్

నరసాపురం అక్టోబర్ 7 జనసముద్రం పశ్చిమగోదావరి జిల్లా ప్రతినిధి





ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు, ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు నరసాపురంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఉప ఖజానా కార్యాలయం అందుబాటులోకి వచ్చింది. బుధవారం నరసాపురం సబ్ కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన నూతన ఉప ఖజానా కార్యాలయాన్ని రాష్ట్ర ప్రభుత్వ విప్, నరసాపురం ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు, ప్రజలకు అవసరమైన ఖజానా సేవలను మరింత వేగవంతంగా, పారదర్శకంగా అందించాలనే ఉద్దేశంతో నూతన కార్యాలయాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రజలకు ప్రభుత్వ సేవలు మరింత చేరువ కావడంతో పాటు, సమయం ఆదా అవుతుందన్నారు. పరిపాలన వికేంద్రీకరణ, జవాబుదారీతనంతో కూడిన ప్రజా సేవలందించడంపై కూటమి ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి ఈ నూతన ఉప ఖజానా కార్యాలయం నిదర్శనమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కార్యాలయం ద్వారా ఉద్యోగులు, పెన్షనర్లు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సేవలు అందించాలని అధికారులకు సూచించారు.

# దసరా పండుగకు 7వేల ప్రత్యేక బస్సులు: టీజీఎస్ ఆర్టీసీ

మొదటిపేజీ తరువాయి
హైదరాబాద్: దసరా పండుగ నేపథ్యంలో సొంతూళ్లకు వెళ్లే వారిని క్షేమంగా గమ్యస్థానాలకు చేరవేసేందుకు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (౦+ూ=ఋ) పూర్తి స్థాయిలో సన్నద్ధమైంది. పండుగ సందర్భంగా 7వేల ప్రత్యేక బస్సులు నడపాలని నిర్ణయించింది. ఆయా రోజుల్లో రద్దీ మేరకు ప్రత్యేక బస్సులు అందుబాటులో ఉంచేలా టీజీఎస్ ఆర్టీసీ యాజమాన్యం ప్లాన్ చేసింది.
కరీంనగర్ జోన్ నుంచి మొత్తం 3533 బస్సులు.. (రీజియన్ల వారీగా ఆదిలాబాద్ 431, నిజామాబాద్ 719, కరీంనగర్ 1175, వరంగల్ 530, ఖమ్మం 678)
హైదరాబాద్ జోన్ నుంచి 2,155 బస్సులు.. (మహబూబ్ నగర్ 645, మెదక్ 255 , నల్గొండ 815, రంగారెడ్డి 440)
గ్రేటర్ హైదరాబాద్ జోన్ నుంచి 1,312 ప్రత్యేక సర్వీసులను నడపాలని టీజీఎస్ ఆర్టీసీ నిర్ణయించింది.
ప్రధానంగా ఈ నెల 9, 10, 16, 17 తేదీల్లో ప్రయాణికుల రద్దీ ఎక్కువగా ఉండే అవకాశం.
ఈ నెల 25, 26 తేదీల్లో తిరుగు ప్రయాణ రద్దీకి సంబంధించి తగిన ఏర్పాట్లు
దసరా పండుగకు నడిపే ప్రత్యేక బస్సులకు రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో ప్రకారం టికెట్ ధరలను సవరించిన టీజీఎస్‌ఆర్టీసీ యాజమాన్యం

## రాహుల్ గాంధీ పోరాటానికి మద్దతుగా సంగారెడ్డిలో జగ్గారెడ్డి దీక్ష

మొదటిపేజీ తరువాయి
సంగారెడ్డి: సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని కోరుతూ రాహుల్ గాంధీ చేస్తున్న పోరాటానికి మద్దతుగా సంగారెడ్డి లోని అంబేద్కర్ విగ్రహం వద్ద జగ్గారెడ్డి, నిర్మల సంఘీభావ దీక్ష చేపట్టారు. బుధవారం రాత్రి 10 గంటల నుంచి దీక్ష ప్రారంభించారు. "దేశ ప్రజల ఓటు హక్కు కోసం రాహుల్ గాంధీ యుద్ధం చేస్తున్నారు. ఆయన పోరాటం కొనసాగినంత కాలం మా దీక్ష కొనసాగుతుంది. ఎన్నికల కమిషన్ సహకారంతోనే భాజపా మూడుసార్లు కేంద్రంలో అధికారంలోకి వచ్చింది. ఈ అంశంపై రాహుల్ గాంధీ అనేక సందర్భాల్లో ప్రశ్నలు లేవనెత్తారు. ఇది కేవలం కాంగ్రెస్ పార్టీ రాజకీయ పోరాటం కాదు. దేశ ప్రజల ఓటు హక్కును కాపాడే రాజకీయ యుద్ధం. త్యాగాల చరిత్ర ఉన్న కుటుంబం నుంచి వచ్చిన రాహుల్ గాంధీ ఇప్పుడు దేశ ప్రజల ఓటు హక్కు కోసం పోరాడుతున్నారు. ఆయన పోరాటానికి ప్రజలంతా స్వచ్ఛందంగా మద్దతుగా నిలవాలి" అని జగ్గారెడ్డి అన్నారు.

## శ్రీవారి నవరాత్రి బ్రహ్మోత్సవాలు.. పది నిమిషాల్లో 60 వేల టికెట్ల బుకింగ్

మొదటిపేజీ తరువాయి
తిరుమల: శ్రీవారి నవరాత్రి బ్రహ్మోత్సవాల నేపథ్యంలో ఈ నెల 12, 13, 14, 18, 19, 20 తేదీలకు సంబంధించిన రూ.300 ప్రత్యేక ప్రవేశ దర్శనం టికెట్లకు భక్తుల నుంచి విశేష స్పందన వచ్చింది. బుధవారం ఉదయం 10 గంటలకు తితిదే ఆన్‌లైన్‌లో టికెట్లు విడుదల చేసింది. రోజుకు పదివేల చొప్పున మొత్తం 60 వేల టికెట్లు విడుదల చేయగా.. అవన్నీ కేవలం పది నిమిషాల్లో ఖాళీ అయ్యాయి. తితిదే వెబ్‌సైట్, యాప్‌లో ఆర్కిటెక్చర్ ఛేంజ్, అప్లికేషన్ అప్డేట్ చేయడంతో ఎలాంటి అవాంతరాలు లేకుండా భక్తులు టికెట్లు బుక్ చేసుకున్నారు. లక్షల మంది భక్తులు టికెట్ల కోసం యత్నించగా.. తితిదే ఐటీ విభాగం సమర్థంగా భక్తులకు ఇబ్బందులు లేకుండా టికెట్లు బుక్ చేసుకునే వెసులుబాటు కల్పించింది.

## మద్యం విక్రయాలతో ఖజానా నింపుకొంది మీరా? మేమా?: మంత్రి జూపల్లి

మొదటిపేజీ తరువాయి
బీఆర్‌ఎస్ హయాంలోనే విచ్చలవిడిగా మద్యం అమ్మకాలు జరిగాయి. వాస్తవాలు తెలుసుకోకుండా విమర్శించడం సరికాదు. మద్యం విక్రయాలతో ఖజానా నింపుకొంది మీరా? మేమా? నేను లెక్కలతో సహా చెబుతున్నా.. సమాధానం చెబుతారా?" అని జూపల్లి ప్రశ్నించారు

## తాళ్లపూడిలో పెద్దపులి సంచారం.. అప్రమత్తమైన అధికారులు

తాళ్లపూడి: తూర్పుగోదావరి జిల్లా తాళ్లపూడి మండలంలో పెద్దపులి సంచరిస్తుందనే సమాచారంతో బుధవారం తెల్లవారుజామున అటవీశాఖ అధికారులు అప్రమత్తమయ్యారు. రెవెన్యూ, పోలీసుశాఖల అధికారులకు సమాచారం అందించారు. ఈ మేరకు తాళ్లపూడి మండలం తుపాకులగూడెం, రాగోలపల్లి, గోపాలపురం మండలం గోపవరం తదితర కొండ, పంటపొలాల్లో పెద్దపులి సంచరిస్తున్నట్లు తెలిసింది. దీంతో తెల్లవారు జామునే పంటపొలాలకు వెళ్లే రైతులు, కూలీలను అటువైపునకు వెళ్లొద్దంటూ దప్పు చాటింపు వేయించారు. దీంతో ప్రజలంతా భయాందోళనకు గురయ్యారు. పెద్దపులి కదలికలపై అటవీశాఖ అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టారు.

## తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులకు రెండు డీఏలు

హైదరాబాద్: రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు తెలంగాణ ప్రభుత్వం రెండు డీఏలు మంజూరు చేసింది. ఈ మేరకు ఉత్తర్వులు జారీ అయ్యాయి. 2024 జనవరి, జులై డీఏలను ప్రభుత్వం విడుదల చేసింది. రెండు డీఏలు కలిపి 6.27 శాతం పెరుగుదల ఉన్నట్లు ప్రభుత్వ వర్గాలు పేర్కొన్నాయి. అక్టోబర్ వేతనంతో కలిపి పెరిగిన డీఏలను చెల్లించనున్నారు. డీఏ బకాయిలు జీపీఎఫ్ ఖాతాలో జమవుతాయి. సీపీఎస్ ఉద్యోగులకు మొదటి డీఏ 33, రెండో డీఏ 27 వాయిదాలలో చెల్లించనున్నారు.

## డిస్కమ్‌లు, ట్రాన్స్‌కో, జెన్‌కోను ప్రైవేటీకరించే ఆలోచనే లేదు: భట్టి

మొదటిపేజీ తరువాయి



విద్యుత్ సిబ్బందిని కించపరిచే విధంగా రాజకీయ నేతలు విమర్శలు చేస్తున్నారు. ఊహించుకుని మాట్లాడటం వల్ల రాష్ట్రానికే నష్టం. రాష్ట్రంలో ఎల్‌నినో ప్రభావం వల్ల భారీగా విద్యుత్ డిమాండ్ పెరిగింది. యాదాద్రి పవర్ ప్లాంట్ పాపం ఎవరిది? ఒక పవర్ ప్లాంట్ పెట్టేముందు.. అవసరమైన కోల్ చూసుకుని పెడతారు. సింగరేణి నుంచి యాదాద్రికి గ్రేడ్ 9 కోల్ సప్లయ్ చేస్తామని చెప్పారు. బొగ్గు సరఫరాకు ఒప్పందం చేసుకుని సప్లయ్ చేయలేదు. మొదటి నుంచి కోల్ అలాట్‌మెంట్ లేకుండానే యాదాద్రి పవర్ ప్లాంట్ కట్టారు" అని భట్టి విక్రమార్క తెలిపారు.

# సీఈసీ రాజీనామా చేసే వరకు పోరాడతాం: సీఎం రేవంత్‌రెడ్డి

మొదటిపేజీ తరువాయి



దిల్లీ: కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ దిల్లీలో ప్రజాస్వామ్యయుతంగా చేపట్టిన ఆందోళనను అడ్డుకోవడం మోదీ, అమిత్ షా.. నిరంకుశత్వానికి నిదర్శనమని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి మండిపడ్డారు. అరెస్ట్ అనంతరం పోలీస్ స్టేషన్‌లో ఉన్న రాహుల్, ప్రియాంకను కలిసేందుకు యత్నించిన రేవంత్‌రెడ్డి, కేరళ సీఎం వీడీ సతీశన్‌ను పోలీసులు అడ్డుకున్నారు. పోలీసుల చర్యను రేవంత్ తీవ్ర స్థాయిలో తప్పుబట్టారు. "సర్‌ను తక్షణమే నిలిపివేయాలి. ప్రజల ఓటు హక్కును ఈసీ హరిస్తోంది. ఎస్సీ, ఎస్టీ, ఆదివాసీ, మైనారిటీ ఓట్ల టార్గెట్‌గా కుట్ర జరుగుతోంది. సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేసే వరకు పోరాడతాం. ఎన్నికల్లో గెలవడానికి ఈడీ, సీబీఐని వాడేవారు. ఇప్పుడు ఈసీని ప్రయోగిస్తున్నారు" అని రేవంత్‌రెడ్డి విమర్శించారు.

## జీఎస్‌ఎంఏ బోర్డు సభ్యులతో ప్రధాని మోదీ భేటీ

మొదటిపేజీ తరువాయి
పలువురు ప్రపంచ నాయకులతో జరిగిన చర్చల్లో డీపీఐ ప్రాధాన్యం వెల్లడైందని, గ్లోబల్ సౌత్ దేశాల అభివృద్ధికి ఈ వేదికలు దోహదపడతాయని అన్నారు.డిజిటల్, సైబర్ మోసాల పెరుగుతున్న ముప్పును ఎదుర్కొనేందుకు సాంకేతిక ఆధారిత పరిష్కారాలు అవసరమని ప్రధాని పేర్కొన్నారు. మోసపూరిత కాల్స్‌పై ప్రజలను అప్రమత్తం చేసే అవగాహన సందేశాలను నిరంతరం పంపాలని సూచించారు. డీప్‌ఫేక్‌లు, కృత్రిమ మేధతో రూపొందించిన కంటెంట్ మూలాన్ని వినియోగదారులు వెంటనే గుర్తించే విధానాలపై పరిశీలన జరగాలని, కొత్త సాంకేతికతలకు ప్రపంచవ్యాప్త ప్రమాణాలు, ఉమ్మడి నియమాలు రూపొందించాలని అన్నారు.భారత్ డిజిటల్ పరివర్తనకు జీఎస్‌ఎంఏ సభ్యుల ప్రశంసలుడిజిటల్ కనెక్టివిటీ, మొబైల్ రంగాల్లో భారత్ ప్రపంచ నాయకత్వ స్థానానికి ఎదుగుతోందని జీఎస్‌ఎంఏ బోర్డు సభ్యులు పేర్కొన్నారు. 4జీ, 5జీ సేవల వేగవంతమైన విస్తరణ, డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ స్థాయి, టెలికాం, మొబైల్ తయారీ రంగాల పురోగతిని వారు అభినందించారు.పెట్టుబడులకు అనుకూలమైన విధానాలను ప్రశంసిస్తూ, డిజిటల్ రంగం మరింత అభివృద్ధి చెందేందుకు సురక్షితమైన, స్థిరమైన, విశ్వసనీయ డిజిటల్ మౌలిక సదుపాయాలు అవసరమని తెలిపారు. 5జీ, 6జీ, కృత్రిమ మేధ, సైబర్ భద్రత, డిజిటల్ సమ్మిళితత్వం, ఉపగ్రహ కనెక్టివిటీ రంగాల్లో భారత్‌తో అంతర్జాతీయ సహకారానికి అవకాశాలు పెరుగుతున్నాయని పేర్కొన్నారు.ఇండియా మొబైల్ కాంగ్రెస్ పదో సంచికకు భారత్ ఆతిథ్యం ఇవ్వనున్న నేపథ్యంలో ఈ సమావేశం జరిగింది. తదుపరి తరం కనెక్టివిటీ, డిజిటల్ సాంకేతికతలపై భారత్ అంతర్జాతీయ భాగస్వామ్యాలను కేంద్ర మంత్రి జ్యోతిరాదిత్య సింధియా ముందుండి బలోపేతం చేస్తున్నారు. 2026లో బార్సిలోనాలో జరిగిన మొబైల్ వరల్డ్ కాంగ్రెస్‌లో భారత ప్రతినిధి బృందానికి నాయకత్వం వహించిన ఆయన, కనెక్టివిటీని అందుబాటు ధరల్లో, సమ్మిళితంగా, భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా తీర్చిదిద్దడంపై జీఎస్‌ఎంఏ మంత్రుల కార్యక్రమంలో ప్రసంగించారు.తదుపరి తరం కనెక్టివిటీ, 6జీ, సురక్షిత డిజిటల్ మౌలిక సదుపాయాలు, కృత్రిమ మేధ, ప్రపంచవ్యాప్తంగా పరస్పర అనుసంధానానికి వీలైన సాంకేతిక ప్రమాణాల రూపకల్పనపై అంతర్జాతీయ చర్చల్లో భారత్ పాత్ర పెరుగుతోందని ఈ సమావేశం వెల్లడించింది. ప్రపంచ మొబైల్ రంగంతో భారత్ భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసేందుకు జీఎస్‌ఎంఏ బోర్డుతో జరిగిన భేటీ దోహదపడనుంది.

## రాజన్న సిరిసిల్ల జిల్లా పురపాలక సంఘంలో ఏం జరుగుతుంది?

మొదటిపేజీ తరువాయి
జనసముద్రం రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 7

రాజన్న సిరిసిల్ల జిల్లా పురపాలక సంఘంలో
మున్సిపల్ అడ్మిని స్టేషన్ డిపార్ట్మెంట్ హైదరాబాద్ సర్కులర్ ఆర్ వో సి నెంబర్ 143551/2020-24/1 తేదీ 18-03-2024 కి విరుద్ధంగా యాడ్స్/ ప్రకటనల పేరుతో సిరిసిల్ల పట్టణ ప్రజల నుండి సిరిసిల్ల మున్సిపల్ మరియు ప్రైవేట్ వ్యక్తులు డబ్బులు వసూలు..
సిరిసిల్ల పట్టణంలో అంబేద్కర్ చౌరస్తా గాంధీ చౌక్ పాత బస్టాండ్ మున్సిపల్ కాంప్లెక్స్ మరియు కొత్త బస్టాండ్ మరియు సిరిసిల్ల పట్టణంలో ఇంకా కొన్ని ప్రాంతాలలో మునిసిపల్ ఆధీనంలో ఉన్న యాడ్ బోర్డ్స్ లలో యాడ్స్ మరియు ఇతర ప్రకటనల కోసం ఎలాంటి నూతన అనుమతులు మరియు పాత వాటి అనుమతి పొడిగించవద్దని మున్సిపల్ అడ్మిని స్టేషన్ డిపార్ట్మెంట్ వారు జారీ చేసిన సర్కులర్ ఆర్ వో సి నెంబర్ 143551/2020-24/1. తేదీ 18 -03-2024 జారీ చేయడం జరిగినది కానీ ఇట్టి సర్కులర్ కి విరుద్ధంగా సిరిసిల్ల పట్టణ ప్రజల దగ్గర యాడ్స్/ ప్రకటనల ఫీజు పేరుతో లక్షలలో రూపాయలు గత మూడున్నర సంవత్సరాల నుండి సిరిసిల్ల మున్సిపల్ అధికారులు మరియు కొంతమంది యాడ్స్ ఏజెన్సీ / ప్రైవేట్ వ్యక్తులు భారీ మొత్తంలో డబ్బులు తీసుకుంటున్నట్టు మున్సిపల్ కమిషనర్ కి ఫిర్యాదు చేశారు మరియు తెలంగాణ మున్సిపాలిటీ ఆక్ట్ 2019 సెక్షన్ 251 కి విరుద్ధంగా సిరిసిల్ల పట్టణ ప్రజలు ఉద్యోగులు డాక్టర్లు న్యాయవాదుల వ్యాపారులు రాజకీయ నాయకుల నుండి లక్షలలో రూపాయలు గత మూడున్నర సంవత్సరాల నుండి అక్రమంగా కొంతమంది మున్సిపల్ సిబ్బంది యాడ్ ఏజెన్సీ/ ప్రైవేట్ వ్యక్తులు తీసుకుంటున్నట్లు ఫిర్యాదారుడు ఫిర్యాదు చేయడం జరిగినది
లైసెన్స్ లేని మరియు లైసెన్స్ పునరుద్ధరణ లేని ఏజెన్సీలు ప్రైవేట్ వ్యక్తులు మున్సిపల్ అధికారులు ఇట్టి డబ్బులని తీసుకోవడం జరుగుతుందని దాదాపు రెండు కోట్ల రూపాయలు అక్రమంగా ప్రజల నుండి ప్రకటనల పేరుతో తీసుకున్నారని సిరిసిల్ల పట్టణం పాత బస్టాండ్ మరియు గాంధీచౌక్ లలో గత దాదాపు సంవత్సరం క్రితం ఏర్పాటు చేసిన యాడ్ హోర్డింగ్ లు ప్రైవేట్ వ్యక్తులకి మున్సిపల్ వారు నిబంధనాలకి విరుద్ధంగా ఇచ్చి వారి ద్వారా డబ్బులు తీసుకుంటున్నారు అంటూ ఫిర్యాదు దారుడు ఆరోపించడం జరిగినది ఇట్టి విషయం పైన సమగ్ర విచారణ జరిపించిన తగు చర్యలు తీసుకోగలరని ఫిర్యాదుదారుడు కమిషనర్ సిరిసిల్ల గారికి కోరడం జరిగినది
ఇట్టి విషయంలో మునిసిపల్ కమిషనర్ ను వివరణ కోరగా టౌన్ ప్లానింగ్ వారిని వివరణ కోరమని తెలిపారు టౌన్ ప్లానింగ్ అధికారిని వివరణ కోరగా వివరణ ఇవ్వలేకపోయారు ఏమి జరుగుతుంది రాజన్న సిరిసిల్ల జిల్లా పురపాలక సంఘంలో?
ఇప్పటికైనా సంబంధిత జిల్లా అధికారులు ప్రజల సొమ్మును పక్కదారి పట్టకుండా ఇట్టి విషయం పై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలని కోరడం జరుగుతుంది

## కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్‌తో చంద్రబాబు భేటీ.. జీహెచ్‌హెచ్ ప్రాజెక్టుపై చర్చ

మొదటిపేజీ తరువాయి
ఈ భేటీలో తెదేపా పార్లమెంటరీ పార్టీ నేత లావు శ్రీకృష్ణదేవరాయలు, రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ పాల్గొన్నారు.
గురువారం.. ప్రధాని మోదీ, హోం మంత్రి అమిత్ షా సహా పలువురు కేంద్ర మంత్రులతోనూ చంద్రబాబు భేటీ కానున్నారు. విశాఖ మెట్రో రైల్ ప్రాజెక్టుతో పాటు, బీచ్ కారిడార్ ప్రాజెక్టులను మంజూరు చేయాలని ప్రధానికి విజ్ఞప్తి చేయనున్నారు. నదుల అనుసంధానం చేపట్టేందుకు అధ్యయనం చేయించాలని కోరనున్నారు. ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలో నెలకొన్న కరవు పరిస్థితుల నుంచి ఉపశమనం కలిగించేలా ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని మోదీ, అమిత్ షాను సీఎం కోరనున్నారు.

# శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాల ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ

- కరపత్రల ఆవిష్కరించిన
- ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి
- గంగు ఉపేందర్ శర్మ
- అక్టోబర్ 11 నుంచి 20 వరకు శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు
- బతుకమ్మకు భారీగా తరలిరానున్న మహిళలు:ప్రత్యేక ఏర్పాట్లు

హనుమకొండ అక్టోబర్ 7 (జనసముద్రం)



చారిత్రక వేయి స్తంభాల రుద్రేశ్వర స్వామి దేవాలయంలో ఈ నెల 11 నుంచి 20వ తేదీ వరకు నిర్వహించనున్న శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాల ఆహ్వాన పత్రిక, బ్రోచర్లు, కరపత్రాలను వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి బుధవారం తన క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఉత్సవాల ఏర్పాట్లపై ఆలయ అధికారులు, ఉత్సవ కమిటీ సభ్యులతో సమీక్ష నిర్వహించారు. గత 50 సంవత్సరాలుగా వేయి స్తంభాల దేవాలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలను వైభవంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ఏడాది కూడా శత చండీ యాగం, మహా రుద్ర యాగం, లక్ష్మీ దుర్గ, గణేశ, సరస్వతి, దశమహావిద్య మహాయాగం, సుదర్శన యాగం, మహా చండీ హోమాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. విశ్వశాంతి, లోకకల్యాణం కోసం ప్రత్యేక పూజా కార్యక్రమాలతో పాటు ప్రతిరోజూ సాంస్కృతిక కార్యక్రమాలు, అన్నదాన ప్రసాద వితరణ చేపట్టనున్నట్లు తెలిపారు. ఉత్సవాల నిర్వహణ కోసం 50 మందితో ఉత్సవ కమిటీని ఏర్పాటు చేశామని, పోలీసు, రెవెన్యూ, మున్సిపల్, దేవాదాయ శాఖల సమన్వయంతో ఏర్పాట్లు చేస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. సుమారు రూ.3 లక్షలతో విద్యుత్ అలంకరణలు ఏర్పాటు చేయాలని నగరపాలక సంస్థను ఆదేశించినట్లు చెప్పారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నామని పేర్కొన్నారు. అక్టోబర్ 10న ప్రారంభమయ్యే బతుకమ్మ పండుగకు పెద్ద సంఖ్యలో మహిళలు తరలివచ్చే అవకాశం ఉన్నందున ఆలయ ప్రాంగణం ముందు భాగంలో మంచినీరు, మరుగుదొడ్లతో పాటు ఇతర మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఎంగిలిపూల బతుకమ్మను అక్టోబర్ 10న, సద్దుల బతుకమ్మను అక్టోబర్ 18న నిర్వహించుకోవాలని సూచించారు. ఆలయ ప్రధాన అర్చకులు గంగు ఉపేంద్ర శర్మ మాట్లాడుతూ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ప్రత్యేక చొరవతో రాష్ట్ర ప్రభుత్వం తరపున, అలాగే తన సొంత ఖర్చులతోనూ దేవీ నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠాపన, వేద పారాయణాలు, అన్నదానం, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణకు ఎమ్మెల్యే బాధ్యత తీసుకున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి డి.అనిల్ కుమార్, ఉత్సవ సమితి అధ్యక్షుడు బత్తిని శ్రీనివాస్ రావు, ఉపాధ్యక్షుడు పల్లం రమేష్, ముఖ్య సలహాదారు కోన శ్రీకర్, తవిటి రెడ్డి, రవీందర్ రెడ్డి, ఆలయ సిబ్బంది మధుకర్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఎల్కతుర్తి నుంచి సిద్ధిపేటకు బీజేపీ శ్రేణుల కదనోత్సాహం

- జెండా ఊపి బైక్ ర్యాలీ ప్రారంభించిన మండల అధ్యక్షుడు : శ్రీకాంత్ యాదవ్
- మోదీ సేవా స్ఫూర్తిని చాటుతూ 400 బైకుల ర్యాలీ
- సేవా సంకల్ప అభియాన్‌లో భాగంగా భారీ బైక్ ర్యాలీ
- మోదీ జన్మదిన వేడుకల్లో బీజేపీ శ్రేణుల జోష్

ఎల్కతుర్తి, అక్టోబర్ 7 (జనసముద్రం)



ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహిస్తున్న సేవా సంకల్ప అభియాన్‌లో భాగంగా ఎల్కతుర్తి మండల కేంద్రం నుంచి సిద్ధిపేట వరకు బీజేపీ ఆధ్వర్యంలో సేవా జ్యోతి యాత్రను ఘనంగా నిర్వహించారు. సుమారు 400 బైకులతో బీజేపీ శ్రేణులు ఈ ర్యాలీలో పాల్గొన్నారు. ఎల్కతుర్తి మండల కేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షుడు మంతుర్తి శ్రీకాంత్ యాదవ్ జెండా ఊపి బైక్ ర్యాలీని ప్రారంభించారు. ఎల్కతుర్తి నుంచి భీమదేవరపల్లి మీదుగా హుస్నాబాద్ చేరుకున్న ర్యాలీలో వివిధ మండలాలకు చెందిన బీజేపీ కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం హుస్నాబాద్ నుంచి సేవా జ్యోతిని సిద్ధిపేట వరకు కొనసాగించారు. ఎల్కతుర్తి మండలం నుంచి సుమారు 60 బైకులు, మొత్తం దాదాపు 400 బైకులతో కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ప్రధాని మోదీ సేవా స్ఫూర్తి, దేశాభివృద్ధి సంకల్పాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లే ఉద్దేశంతో యాత్ర నిర్వహించినట్లు నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా మంతుర్తి శ్రీకాంత్ యాదవ్ మాట్లాడుతూ, ప్రధాని నరేంద్ర మోదీ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవిస్తూ భారతదేశాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపించాలని ఆకాంక్షిస్తూ సేవా జ్యోతి యాత్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు, మండల ప్రధాన కార్యదర్శులు, ఉపాధ్యక్షులు, కార్యదర్శులు, శక్తి కేంద్రాల ఇన్‌చార్జిలు, బూత్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, బీజేపీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బతుకమ్మ వేడుకలను భతుకమ్మ వేడుకలను ఘనంగా ఏర్పాట్లు చేయాలి

- మహిళలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని మౌలిక వసతులు కల్పించాలి మాధవరం కృష్ణారావు

జానసముద్రం న్యూస్ కుకట్ పల్లి ప్రతినిధి అక్టోబర్ 8



కూకట్ పల్లి ఐడీఎల్ చెరువును పరిశీలించి బతుకమ్మ ఏర్పాట్లపై అధికారులతో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సమీక్ష తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ వేడుకలను పురస్కరించుకుని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు బుధవారం ఐడీఎల్ చెరువును పరిశీలించారు. రానున్న బతుకమ్మ వేడుకలకు సంబంధించి అక్కడ చేపట్టాల్సిన ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. బతుకమ్మ వేడుకలకు పెద్ద సంఖ్యలో మహిళలు, ఆడపడుచులు హాజరయ్యే అవకాశం ఉన్నందున వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. చెరువు పరిసరాల్లో విద్యుత్ దీపాలంకరణ, పారిశుద్ధ్యం, తాగునీరు, ఇతర అవసరమైన మౌలిక వసతులను సమకూర్చాలని సూచించారు.

ముఖ్యంగా శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలని పోలీసు అధికారులకు ఎమ్మెల్యే సూచించారు. మహిళలకు సౌకర్యవంతమైన వాతావరణం కల్పించేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు.

కూకట్‌పల్లి నియోజకవర్గ పరిధిలో బతుకమ్మ వేడుకలు నిర్వహించే సున్నం చెరువు, కాముని చెరువు, ఐడీఎల్ చెరువు, బోయిన్ చెరువు, బోయినపల్లి తదితర ప్రాంతాల్లో అవసరమైన అన్ని మౌలిక వసతులు కల్పించి ఏర్పాట్లను పూర్తి చేయాలని సంబంధిత అన్ని విభాగాల అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రత్యేక ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను మన ఆడపడుచులందరూ ఆనందంగా, ఘనంగా జరుపుకోవాలి. ప్రతి ఒక్కరికీ ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయడమే మా లక్ష్యం" అని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు తెలిపారు.

ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజలకు, ముఖ్యంగా ఆడపడుచులందరికీ ఎమ్మెల్యే బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పగడాల బాబూరావు, ప్రభాకర్ గౌడ్, వెంకటేష్, మాధవరం రంగారావు తులసిరావు, ఆనందరావు, నాగరాజు, ఆరోగ్య రెడ్డి మరియు ఉన్నతాధికారులు, వివిధ శాఖలకు చెందిన అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల కమిషనర్ రాజీనామా చేయాలి : అన్నవరపు కనకయ్య.

జన సముద్రం న్యూస్,పినపాక నియోజకవర్గం ప్రతినిధి, అక్టోబర్ 7..



ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్వర్ కుమార్ రాజీనామా చేయాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య డిమాండ్ చేశారు. బుధవారం పినపాక మండలం, జానంపేటలో సీపీఎం ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ప్రస్తుతం కొనసాగుతున్న సర్ ప్రక్రియలో పలు తప్పులు జరుగుతున్నాయని ఆరోపిస్తూ ఆయన తీవ్రంగా మండిపడ్డారు. ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత, నిష్పక్షపాత వైఖరి, నిబంధనల అమలు ఎంతో కీలకమని, అయితే సర్ ప్రక్రియలో తప్పుల వలన ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడుతోందన్నారు .అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సర్ ప్రక్రియలో చోటుచేసుకున్న లోపాలను సమగ్రంగా పరిశీలించి, వాటిని వెంటనే సరిదిద్దాలని కనకయ్య కోరారు. ప్రక్రియకు సంబంధించి ప్రజలకు స్పష్టమైన సమాచారం అందించాలని, వారి అభ్యంతరాలు, ఫిర్యాదులను పరిగణనలోకి తీసుకుని పరిష్కరించాలని అన్నారు. ప్రజల హక్కులకు ఎలాంటి భంగం కలగకుండా ఎన్నికల ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ఎన్నికల ప్రక్రియలో జరుగుతున్న పరిణామాలపై ప్రజలకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలని సీపీఎం నాయకులు డిమాండ్ చేశారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం అవసరమైన చర్యలు చేపట్టాలని అన్నవరపు కనకయ్య డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు నిమ్మల వెంకన్న, మండల కార్యదర్శి గోవర్ధన్, మండల కమిటీ సభ్యులు మడివి రమేష్,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# దుమ్ము రేపుతున్న లారీలు.. ఇబ్బందుల్లో గ్రామస్తులు..!







- ధ్వంసమైన రోడ్లు... పనిచేయని వ్యవసాయ బోర్లు...!
- సర్పంచ్ సుమలత, ఉపసర్పంచ్ నరసమ్మ ఆవేదన.

జన సముద్రం న్యూస్,పినపాక నియోజకవర్గం ప్రతినిధి, అక్టోబర్ 7.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పినపాక మండలం వీరాపురం ర్యాంపు కార్యకలాపాల కారణంగా టీ.కొత్తగూడెం గ్రామపంచాయతీతో పాటు గ్రామ ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సర్పంచ్ కనితి సుమలత, ఉప సర్పంచ్ రాయల నరసమ్మ ఆవేదన వ్యక్తం చేశారు. ర్యాంపు నుంచి భారీ వాహనాలు నిరంతరం రాకపోకలు సాగిస్తుండటంతో గ్రామంలోని రహదారులు దెబ్బతింటున్నాయని, వాహనాల రాకపోకల సమయంలో విపరీతంగా లేస్తున్న దుమ్ము కారణంగా వ్యవసాయ పనులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని, గ్రామ పరిసరాల్లోని పంటలపై కూడా ప్రభావం పడుతోందని పేర్కొన్నారు. మరోవైపు గ్రామంలోని బోర్లు సక్రమంగా పనిచేయకపోవడంతో వ్యవసాయానికి అవసరమైన నీటి విషయంలో రైతులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. రహదారులు దెబ్బతినడంతో వాటి మరమ్మతులకు పంచాయతీపై అదనపు ఆర్థిక భారం పడుతోందని సర్పంచ్, ఉప సర్పంచ్ పేర్కొన్నారు.

ర్యాంపు కార్యకలాపాల వల్ల గ్రామానికి ఏర్పడుతున్న ఇబ్బందులను సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించాలని వారు కోరారు. ర్యాంపు నిర్వహణతో గ్రామ ప్రజలకు ఇబ్బందులు కలగకుండా దుమ్ము నియంత్రణ, రహదారుల పరిరక్షణ, నీటి సమస్య పరిష్కారం వంటి అంశాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

మూడు రోజులు పట్టాలు కట్టే అవకాశం కల్పించాలి : సర్పంచ్ కనితి సుమలత.

ర్యాంపు కారణంగా టీ. కొత్తగూడెం గ్రామపంచాయతీకి, గ్రామస్తులకు కలుగుతున్న ఇబ్బందులకు పరిహారంగా మూడు రోజుల పాటు టీ.కొత్తగూడెం గ్రామస్తులకు లారీలపై పట్టాలు కట్టే అవకాశం కల్పించాలని సర్పంచ్ కనితి సుమలత కోరారు. గతంలో గ్రామస్తులకు ఉమ్మడిగా పట్టాలు కట్టుకునే అవకాశం కల్పించిన విధంగానే ప్రస్తుతం కూడా అవకాశం కల్పించాలని ఆమె డిమాండ్ చేశారు.

ర్యాంపు కార్యకలాపాల ద్వారా ఏర్పడుతున్న సమస్యలను దృష్టిలో ఉంచుకుని గ్రామ ప్రజల ప్రయోజనాలను కూడా పరిగణనలోకి తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామానికి నష్టం జరుగుతున్న పరిస్థితుల్లో పంచాయతీకి, ప్రజలకు ప్రయోజనం చేకూరేలా ర్యాంపు నిర్వాహకులు, అధికారులు సమన్వయంతో నిర్ణయం తీసుకోవాలని కోరారు. గ్రామ రహదారుల మరమ్మతులు, దుమ్ము నియంత్రణ, బోర్ల సమస్య, వ్యవసాయానికి ఎదురవుతున్న ఇబ్బందులపై సమగ్రంగా పరిశీలించి శాశ్వత పరిష్కారం చూపాలని సర్పంచ్, ఉప సర్పంచ్ కోరారు. మూడు రోజుల పాటు పట్టాలు కట్టుకునే అవకాశం కల్పించడం ద్వారా గ్రామస్తులకు ఆదాయం, కొంత ఉపశమనం కలిగించిన వారు అవుతారని అన్నారు. ర్యాంపు కార్యకలాపాల వల్ల గ్రామానికి కలుగుతున్న నష్టాలను పరిగణనలోకి తీసుకోవాలని అధికారులను కోరారు.

# బిజెపి కిసాన్ మోర్చా జిల్లా వైస్ ప్రెసిడెంట్ గా నియామకం రాజేందర్ రెడ్డి

వెల్దండ,అక్టోబర్,08(జనసముద్రం న్యూస్)



భారతీయ జనతా పార్టీ నాగర్ కర్నూల్ జిల్లా కిసాన్ మోర్చా వైస్ ప్రెసిడెంట్ గా వెల్దండ మండలానికి చెందిన సింగల్ విండో వైస్ ప్రెసిడెంట్ రాజేంద్రరెడ్డి నియమితులయ్యారు ఈ సందర్భంగా కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు చంద్రారెడ్డి బిజెపి జిల్లాఅధ్యక్షుల వేముల నరేందర్ రావుఆయనకు పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపి నియామక పత్రం అందజేశారు ఆయన మాట్లాడుతూ పార్టీ తనపై ఉంచిన నమ్మకాలు నిలబెట్టుకుంటూ అప్పగించిన బాధ్యతలను సమర్థివంతంగా నిర్వహించాలని పలువులు ఆకర్షించారు ఆయన నాయకత్వంలో పార్టీ సిద్ధాంతలను ప్రజల్లోకి తీసుకెళ్ళేందుకు కృషి చేయాలని పేర్కొన్నారు సామాజిక సేవా కార్యక్రమాలను చురుగ్గా పాల్గొంటూ పార్టీ సిద్ధాంతంలో ప్రజల్లోకి తీసుకెళ్తూ కృషి చేయాలని పార్టీ అభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తూ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు పొందాలని ఆశిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ మాజీ కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి రాష్ట్ర కార్యదర్శి పోతుగంటి భరత్ ప్రసాద్ జిల్లా అధ్యక్షులు వేముల నరేంద్రరావు నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ఎంబీబీఎస్ పూర్తిచేసి ఏజెన్సీ ప్రజలకు సేవ చేయాలి: అన్నవరపు కనకయ్య.

జన సముద్రం న్యూస్,పినపాక నియోజకవర్గం ప్రతినిధి, అక్టోబర్ 7.



నీట్ లో ప్రతిభ కనపరిచి ఎంబీబీఎస్‌లో ప్రభుత్వ వైద్య విద్య సీటు సాధించిన నివేదన్‌ను సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య అభినందించారు. ఈ సందర్భంగా అన్నవరపు కనకయ్య మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతానికి చెందిన విద్యార్థి నీట్‌లో ప్రతిభ కనబరిచి ప్రభుత్వ వైద్య విద్యలో సీటు సాధించడం అభినందనీయమన్నారు. పట్టుదలతో చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు.

సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు నిమ్మల వెంకన్న మాట్లాడుతూ నివేదన్ ఎంబీబీఎస్ విద్యను విజయవంతంగా పూర్తి చేసి ఏజెన్సీ ప్రాంత ప్రజలకు వైద్య సేవలు అందించాలని కోరారు. మారుమూల ప్రాంతాల్లో వైద్య సేవల అవసరం ఎక్కువగా ఉన్నందున భవిష్యత్తులో స్థానిక ప్రజలకు అందుబాటులో ఉండే వైద్యుడిగా సేవలందించాలని నివేదన్‌ను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

# కలెక్టరేట్ ముట్టడి జయప్రదం చేయాలి : పేరం వెంకటేశ్వర్లు.

జన సముద్రం న్యూస్,పినపాక నియోజకవర్గం ప్రతినిధి, అక్టోబర్ 7..

నేడు కలెక్టరేట్ కార్యాలయం ముందు అఖిలపక్షం ఆధ్వర్యంలో నిర్వహించనున్న నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కాంగ్రెస్ మండల అధ్యక్షులు పేరం వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. పినపాక మండలం జానంపేట గ్రామంలో ఆయన మాట్లాడుతూ పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పిలుపుమేరకు ఈ నిరసన కార్యక్రమానికి ప్రతి కార్యకర్త స్వచ్ఛందంగా తరలివచ్చి నిరసనను విజయవంతం చేయాలని కోరారు. సర్ కార్యక్రమంలో జరుగుతున్న అవకతవకలపై ఎన్నికల కమిషనర్ తక్షణమే రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం అఖిలపక్షం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ నిరసనలో నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు.



# ప్రజల అభివృద్ధికి అందరి సమన్వయంతో

- రాజకీయాలకు అతీతంగా కలిసి రావాలి
- రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 7, 2026;**





ప్రజా సంక్షేమం, గ్రామాల అభివృద్ధి కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలకు ప్రజలందరూ రాజకీయాలకు అతీతంగా సహకరించాలని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు. బుధవారం జిల్లాలోని మందమర్రి మండలం వెంకటాపూర్ గ్రామంలో విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణానికి ఎస్.ఈ. బానోత్ రాజన్న, మండల తహసిల్దార్ సతీష్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి రాజేశ్వర్, స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రికి మాట్లాడుతూ గ్రామంలో విద్యుత్ సదుపాయాల విస్తరణ, రహదారుల అభివృద్ధి, పేదలకు సంక్షేమ పథకాల అమలు తదితర కార్యక్రమాలను సమన్వయంతో ముందుకు తీసుకు వెళ్ళవలసిన అవసరం ఉందని తెలిపారు. గ్రామంలో 33 కె.వి. విద్యుత్ సబ్‌స్టేషన్ ఏర్పాటు ఎంతో ముఖ్యమైన అభివృద్ధి కార్యక్రమమని, సబ్‌స్టేషన్ ఏర్పాటుకు భూమి కేటాయింపు విషయంలో కొందరు అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నారని, కొందరు గ్రామస్తులు భూమి విషయమై తమను కలిసి విజ్ఞప్తి చేశారని, గ్రామ ప్రజల భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని అందరి సహకారంతో సమస్యను పరిష్కరించుకోవాలని సూచించారు. భవిష్యత్‌లో పెరుగుతున్న విద్యుత్ అవసరాలను ముందుగానే అంచనా వేసి సబ్‌స్టేషన్లను ఏర్పాటు చేస్తున్నామని, ఈ క్రమంలో సుమారు 3 కోట్ల రూపాయల వ్యయంతో సబ్ స్టేషన్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అర్హులైన పేద కుటుంబాలకు ఉచిత విద్యుత్ కనెక్షన్లు అందించడంతో పాటు ఉచిత విద్యుత్ పథకాల ద్వారా పేదలపై ఆర్థిక భారం తగ్గిస్తున్నామని తెలిపారు.

ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేద కుటుంబాలకు పక్కా ఇళ్లు నిర్మించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని,. గ్రామంలో 32 ఇందిరమ్మ ఇళ్లు మంజూరయ్యాయని, అర్హులైన ప్రతి కుటుంబానికి ఇండ్లు అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. మంజూరైన ఇళ్ల నిర్మాణం ప్రారంభించని లబ్ధిదారులను గుర్తించి, ప్రభుత్వ సహకారంతో ఇండ్ల నిర్మాణం పూర్తయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు.

పేద ప్రజలకు సామాజిక భద్రత కల్పించడంలో భాగంగా గ్రామానికి 38 పెన్షన్లు మంజూరయ్యాయని, అర్హులైన 38 మంది లబ్ధిదారులకు పెన్షన్లు అందనున్నాయని తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, పేదలకు ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇళ్లు, పెన్షన్లు తదితర సంక్షేమ కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేస్తుందని తెలిపారు.

పిల్లలకు నాణ్యమైన విద్య అందించడం ద్వారా వారు భవిష్యత్‌లో ఉన్నత స్థాయికి ఎదిగి మంచి ఉద్యోగాలు పొందే అవకాశం ఉంటుందని, రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగ అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలలో 10 వేల మంది ఉపాధ్యాయులను నియమించడం జరిగిందని, విద్యా ప్రమాణాలను మెరుగుపరచడంతో పాటు విద్యార్థులకు మెరుగైన మౌలిక వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. నియోజకవర్గంలో సుమారు 100 కోట్ల రూపాయల వ్యయంతో ప్రత్యేక పాఠశాల ఏర్పాటు కానుందని, సిబిఎస్ఈ/రెసిడెన్షియల్ విద్యా సదుపాయాలతో సుమారు 2 వేల 500 మంది విద్యార్థులకు వసతితో కూడిన విద్యా సంస్థ ఏర్పాటు చేసేందుకు చర్యలు కొనసాగుతున్నాయని, ఈ అవకాశాలను స్థానిక విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా అర్హులైన లబ్ధిదారులకు 10 లక్షల రూపాయల వరకు కార్పొరేట్ స్థాయి ఉచిత వైద్య సదుపాయం అందించడం జరుగుతుందని, చికిత్స ఖర్చులు పెరిగిన సందర్భాలలో పేదలపై భారం పడకుండా ముఖ్యమంత్రి సహాయనిధి నుండి ఆర్థిక సహాయం అందిస్తున్నామని తెలిపారు. ప్రజలు చిన్నచిన్న వైద్య అవసరాల కోసం దూర ప్రాంతాలకు వెళ్లవలసిన పరిస్థితి లేకుండా స్థానికంగానే మెరుగైన వైద్య సదుపాయాలు అందుబాటులోకి తీసుకురావడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు.

గ్రామాలలో రహదారుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తుందని, ఎం.ఎల్.ఎ. కాలనీ నుండి ఆర్‌కె-5 వరకు సుమారు 4.7 కిలోమీటర్ల రహదారి నిర్మాణానికి 4.85 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయడం జరిగిందని, రాబోయే రోజులలో గ్రామంలోని అన్ని ప్రాంతాలలో అవసరమైన రహదారులను అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

గ్రామాలలో రాత్రివేళ ప్రజలకు మెరుగైన వెలుతురు, భద్రత కల్పించేందుకు హైమాస్ లైట్లను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. అవసరమైన ప్రాంతాలను గుర్తించి దశలవారీగా హైమాస్ లైట్లను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.

యువతకు స్థానికంగా మాత్రమే కాకుండా అంతర్జాతీయ స్థాయిలో మెరుగైన ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలను చేపడుతున్నామని తెలిపారు. డ్రైవింగ్ తదితర నైపుణ్యాలు కలిగిన యువత కొంతకాలం అనుభవం సంపాదించడంతో పాటు విదేశీ భాషలను నేర్చుకుంటే మంచి ఉద్యోగ అవకాశాలు పొందవచ్చని, జర్మన్ భాషలో శిక్షణ అందించి, జర్మనీలో ఉద్యోగ అవకాశాలు కల్పించే కార్యక్రమాన్ని చేపడుతున్నామని తెలిపారు. ఇప్పటికే సుమారు 70 మంది యువతకు జర్మన్ భాషలో శిక్షణ కొనసాగుతోందని, పలువురు 4 నెలలుగా శిక్షణ పొందుతున్నారని, మరో 3, 4 నెలలలో శిక్షణ పూర్తి చేసిన వారికి జర్మనీలో ఉద్యోగ అవకాశాలు కల్పించే దిశగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

నస్పూర్ మండల కేంద్రంలో జరిగిన రహదారి ప్రమాదంలో మృతి చెందిన వెంకటాపూర్ గ్రామస్థుల మృతికి సంతాపంగా మంత్రి, ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్థులు రెండు నిమిషాలు మౌనం పాటించి మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

అనంతరం మందమర్రి మున్సిపల్ పరిధిలోని 24 వార్డులకు సంబంధించి సుమారు 15 కోట్ల రూపాయల యు.ఐ.డి.ఎఫ్. నిధులతో 14వ వార్డులో అభివృద్ధి పనులకు మున్సిపల్ కమిషనర్ రాయలింగు తో కలిసి శంకుస్థాపన చేశారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను దశలవారీగా కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. సుమారు 40 కోట్ల రూపాయలతో వివిధ అభివృద్ధి పనులు త్వరలో ప్రారంభం కానున్నాయని తెలిపారు. పట్టణ ప్రజలకు స్వచ్ఛమైన త్రాగునీరు అందించేందుకు అమృత్ పథకం ద్వారా ఇంటింటికీ నల్లా కనెక్షన్లు అందించే కార్యక్రమం కొనసాగుతుందని, పట్టణంలో పారిశుద్ధ్యాన్ని మెరుగుపరిచేందుకు సి.సి. మురుగు కాలువల నిర్మాణానికి చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. మందమర్రి పట్టణాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు, త్రాగునీరు, డ్రైనేజీ సదుపాయాలు అందించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# గ్రామాలలో పరిశుభ్రత, సురక్షిత త్రాగునీటిపై అవగాహన కల్పించాలి,






- దాంపూర్ లో బాలవికాస నీటి శుద్ధీకరణ పథకం ప్రారంభం,
- రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద,

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 7, 2026:**

గ్రామీణ ప్రాంతాలలో ప్రజలకు సురక్షితమైన త్రాగునీరు అందించడంతో పాటు నీటి వనరుల పరిరక్షణ, పరిశుభ్రతపై అవగాహన కల్పించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని తెలంగాణ రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు. బుధవారం జిల్లాలోని భీమారం మండలం దాంపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన బాలవికాస నీటి శుద్ధికరణ పథకాన్ని అధికారులు, ప్రజా ప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి గడ్డం వివేకానంద, మాట్లాడుతూ బాలవికాస నీటి శుద్ధికరణ పథకం ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. 3 లక్షల 25 వేల రూపాయలతో ఏర్పాటు చేయడం జరిగిందని, 5 రూపాయలకు 20 లీటర్ల శుద్ధమైన త్రాగునీటిని అందుబాటులో ఉంచడం జరుగుతుందని తెలిపారు. నీటిని పొదుపుగా వినియోగించడం, త్రాగునీటి వనరులను పరిశుభ్రంగా ఉంచడం, నీటి కాలుష్యాన్ని నివారించడం వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. గ్రామాలలోని నీటి సరఫరా వ్యవస్థను నిరంతరం పర్యవేక్షిస్తూ, ప్రజలకు స్వచ్ఛమైన త్రాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజా సంక్షేమంలో భాగంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా గ్రామంలో 72 ఇండ్ల పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. గృహజ్యోతి పథకం క్రింద అర్హులైన లబ్ధిదారులకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రేషన్ కార్డుదారులకు చౌక ధరల దుకాణాల ద్వారా ఒక్కొక్కరికి 6 కిలోల చొప్పున సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం ద్వారా 10 లక్షల రూపాయల విలువ గల కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని అందించడం జరుగుతుందని, వ్యయపరిమితి దాటిన వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందని తెలిపారు. విద్యారంగ అభివృద్ధిలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలలో సుమారు 10 వేల మంది ఉపాధ్యాయులను నియమించి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని తెలిపారు. చెన్నూర్ నియోజకవర్గ పరిధిలోని సోమనపల్లిలో 200 కోట్ల రూపాయల వ్యయంతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రజల సౌకర్యార్థం 100 పడకలతో ప్రభుత్వ ఆసుపత్రిని ఏర్పాటు చేయడం జరిగిందని, త్వరలోనే ప్రారంభించి ప్రజలకు వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రజల కోసం పల్లె దవాఖానకు శంకుస్థాపన చేయడం జరిగిందని, 4 కోట్ల రూపాయలతో సి.సి. రహదారుల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. బతుకమ్మ కొరకు హైమాస్ లైట్లు ఏర్పాటు చేయడం జరుగుతుందని, బోర్లు ఏర్పాటు చేసి నీటిని అందుబాటులో ఉంచేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో దాంపూర్ సర్పంచ్ చేగొండ కొమురయ్య, సంబంధిత అధికారులు, సిబ్బంది, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రేటర్ హైదరాబాద్ ఎన్నికల్లో బీసీలకు తగిన ప్రాధాన్యత కల్పించాలి

- మేడ్చల్--మల్కాజిగిరి జిల్లాలో బీసీలకు కార్పొరేటర్ టికెట్లు కేటాయించాలి

**మల్కాజిగిరి జనసముద్రం న్యూస్, అక్టోబర్ 07**



గ్రేటర్ హైదరాబాద్ ఎన్నికల్లో మేడ్చల్--మల్కాజిగిరి జిల్లాలోని బీసీ సమాజానికి అన్ని రాజకీయ పార్టీలు తగిన ప్రాధాన్యత కల్పించాలని జాతీయ బీసీ మహాసభ మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఈట లక్ష్మి నారాయణ ముదిరాజ్ డిమాండ్ చేశారు.

జిల్లాలో అధిక జనాభా కలిగిన బీసీలు గత ఎన్నికల్లో కీలక పాత్ర పోషించినప్పటికీ, రాజకీయ ప్రాతినిధ్యం ఆశించిన స్థాయిలో లభించడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో గ్రేటర్ హైదరాబాద్ ఎన్నికల్లో బీసీ సమాజానికి సముచిత ప్రాధాన్యతను గుర్తించి, అన్ని రాజకీయ పార్టీలు బీసీ అభ్యర్థులకు తగిన సంఖ్యలో కార్పొరేటర్ టికెట్లు కేటాయించాలని ఈట లక్ష్మి నారాయణ ముదిరాజ్ కోరారు.

బీసీలకు రాజకీయ ప్రాతినిధ్యం పెరిగితే వారి సమస్యలను ప్రజాప్రతినిధులు మరింత సమర్థవంతంగా ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లే అవకాశం ఉంటుందని ఆయన పేర్కొన్నారు.

# ఏడు మండలాల తహసీల్దార్లతో ఎమ్మెల్యే పాయం సమీక్ష.

**జన సముద్రం న్యూస్, పినపాక నియోజకవర్గం ప్రతినిధి, అక్టోబర్ 7.**



– అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకోవాలి.

పినపాక నియోజకవర్గ పరిధిలోని ఏడు మండలాల్లో ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల పురోగతిపై పినపాక ఎమ్మెల్యే, తెలంగాణ శాసనసభ ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్మన్ పాయం వెంకటేశ్వర్లు సమీక్ష నిర్వహించారు. బుధవారం మణుగూరులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు మణుగూరు, అశ్వాపురం, పినపాక, బూర్గంపాడు, ఆళ్లపల్లి, కరకగూడెం, గుండాల మండలాల తహసీల్దార్లతో ఆయన సమావేశమై వివిధ ప్రభుత్వ పథకాల అమలు తీరును మండలాల వారీగా సమీక్షించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు చేరేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సూచించారు. ప్రజలకు అందాల్సిన ప్రభుత్వ సేవల్లో ఎలాంటి జాప్యం లేకుండా అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రజల సమస్యలను తెలుసుకుని పరిష్కరించాలని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలుపై ప్రత్యేకంగా సమీక్షించిన ఎమ్మెల్యే, పేద కుటుంబాలకు మంజూరైన ఇళ్ల నిర్మాణాల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. నిర్మాణాలు ప్రారంభం కాని ఇళ్లు, నిర్మాణ దశలో ఉన్న ఇళ్లు, పూర్తయిన ఇళ్ల వివరాలను మండలాల వారీగా పరిశీలించారు. అర్హులైన ప్రతి కుటుంబానికి సొంతింటి కల నెరవేరేలా నిర్మాణ పనులపై క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ కొనసాగించాలని అధికారులను ఆదేశించారు. అలాగే అర్హులైన కుటుంబాలకు స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ, కొత్త రేషన్ కార్డుల కోసం వచ్చిన దరఖాస్తులు, పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల వివరాలను కూడా సమీక్షించారు. అర్హత ఉన్న ఏ కుటుంబం కూడా ఆహార భద్రతా ప్రయోజనాలకు దూరం కాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలు తదితర అర్హులైన లబ్ధిదారులకు అందుతున్న సామాజిక భద్రతా పింఛన్లపై కూడా ఎమ్మెల్యే అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి పింఛన్ సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల కింద వచ్చిన దరఖాస్తులు, వాటి పరిశీలన, పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల పరిస్థితిని సమీక్షించి అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ ఆర్థిక సహాయం త్వరగా అందేలా చూడాలని సూచించారు. రైతులకు సంబంధించిన భూ సమస్యలు, భూ రికార్డుల సవరణలు, పట్టాదారు పాస్ పుస్తకాలు, భూ వివాదాలకు సంబంధించిన దరఖాస్తులపై కూడా అధికారులతో చర్చించారు. రైతులు, ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి రాకుండా దరఖాస్తులను నిబంధనల ప్రకారం త్వరితగతిన పరిశీలించి పరిష్కరించాలని ఎమ్మెల్యే సూచించారు. గ్రామాల్లో మౌలిక వసతులు, ప్రజల సమస్యలు, ప్రభుత్వ భూముల పరిరక్షణ, ఆదాయ ధ్రువపత్రాలు, కుల ధ్రువపత్రాలు, నివాస ధ్రువపత్రాలు తదితర రెవెన్యూ సేవలపైనా సమీక్ష నిర్వహించారు. ప్రజల నుంచి వచ్చే దరఖాస్తులను అనవసరంగా పెండింగ్‌లో ఉంచకుండా నిబంధనల ప్రకారం నిర్ణీత సమయంలో పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి సంక్షేమ పథకం అర్హులైన ప్రజలకు చేరడమే లక్ష్యంగా అధికారులు పనిచేయాలని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ, క్షేత్రస్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో పినపాక నియోజకవర్గంలోని ఏడు మండలాల తహసీల్దార్లు, రెవెన్యూ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తల్లి, బిడ్డల ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యత : పినపాక ఎమ్మెల్యే, ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్మన్ పాయం వెంకటేశ్వర్లు.

**జన సముద్రం న్యూస్, పినపాక నియోజకవర్గం ప్రతినిధి, అక్టోబర్ 7.**



అశ్వాపురం రైతు వేదికలో అంగన్వాడీ సిబ్బంది ఆధ్వర్యంలో నిర్వహించిన 9వ పోషణ మాసం -- "మన అంగన్వాడీ.. మన బాధ్యత" కార్యక్రమంలో పినపాక ఎమ్మెల్యే, తెలంగాణ శాసనసభ ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్మన్ పాయం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గర్భిణీ స్త్రీలు, బాలింతలు, చిన్నారుల ఆరోగ్యం, పోషకాహారం, పరిశుభ్రత, ఆరోగ్య పరిరక్షణకు సంబంధించిన అంశాలపై నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని పలు అంశాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గర్భిణీ స్త్రీలకు నిర్వహించిన సామూహిక శ్రీమంత వేడుకలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పాల్గొని గర్భిణీలను ఆశీర్వదించి, వారికి శుభాకాంక్షలు తెలిపారు. తల్లి ఆరోగ్యం, బిడ్డ ఆరోగ్యం పరస్పరం ముడిపడి ఉంటాయని, గర్భధారణ సమయంలో తల్లులు పోషక విలువలు కలిగిన ఆహారం తీసుకోవడంతో పాటు క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. అంగన్వాడీ సిబ్బంది ఏర్పాటు చేసిన పోషకాహార ప్రదర్శనను ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పరిశీలించారు. గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు అవసరమైన పోషక విలువలు కలిగిన వివిధ రకాల ఆహార పదార్థాలు, ఆకుకూరలు, కూరగాయలు, పప్పు ధాన్యాలను పరిశీలించి, వాటి పోషక విలువలు, ఆరోగ్య ప్రయోజనాల గురించి అంగన్వాడీ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. స్థానికంగా లభించే ఆకుకూరలు, కూరగాయలు, పౌష్టికాహార పదార్థాలను రోజువారీ ఆహారంలో భాగంగా చేసుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవచ్చని తెలిపారు. అదే కార్యక్రమంలో చిన్నారులకు అక్షరాభ్యాసం నిర్వహించి, వారికి అక్షరాలు దిద్దించారు. చిన్నారుల తొలి విద్యాభ్యాసం సంతోషంగా ప్రారంభం కావాలని ఆకాంక్షిస్తూ వారికి ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు. బాల్యంలోనే పిల్లలకు పోషకాహారంతో పాటు విద్య, మంచి అలవాట్లు, ఆరోగ్యకరమైన జీవన విధానంపై అవగాహన కల్పించడం ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. చిన్నారుల ఎదుగుదలలో తొలి దశ ఎంతో కీలకమని, ఈ సమయంలో వారికి సరైన పోషకాహారం అందించడంతో పాటు పరిశుభ్రమైన వాతావరణం కల్పించాలని పాయం వెంకటేశ్వర్లు తెలిపారు. పిల్లల ఆరోగ్యం, ఎదుగుదలపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ ఉండాలని, అవసరమైన సూచనలు అందించడంలో అంగన్వాడీ సిబ్బంది మరింత చురుకైన పాత్ర పోషించాలని అన్నారు. "మన అంగన్వాడీ.. మన బాధ్యత" అనే నినాదం ప్రతి కుటుంబానికి చేరేలా పోషణ మాసం కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని ఎమ్మెల్యే సూచించారు. గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల్లో పోషకాహార లోపాన్ని నివారించేందుకు ప్రభుత్వ శాఖలు, అంగన్వాడీ సిబ్బంది, ప్రజలు సమిష్టిగా కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఆరోగ్యకరమైన తరం నిర్మాణానికి పోషకాహారం ఎంతో ముఖ్యమని తెలిపారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా అందుతున్న పోషకాహారం, ఆరోగ్య సేవలు సక్రమంగా అందేలా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో , తహసిల్దార్, అంగన్వాడీ అధికారులు, సిబ్బంది, సంబంధిత శాఖల అధికారులు, మండల అధ్యక్షులు ఓరుగంటి రమేష్ బాబు, సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, ముఖ్య నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, గర్భిణీ స్త్రీలు, బాలింతలు, మహిళలు, చిన్నారులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# చెంచు ఐక్యవేదిక కమిటీలు ఏర్పాటు

**కడ్తాల్ న్యూస్ (అక్టోబర్ 7)జనసముద్రం**



తెలంగాణ రాష్ట్ర చెంచు ఐక్యవేదిక అధ్యక్షులు నిమ్మల శ్రీనివాసులు ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా, కడ్తాల్ మండల కమిటీలను ఏర్పాటు చేశారు. జిల్లా అధ్యక్షుడిగా నల్లవోతుల రాములు, ఉపాధ్యక్షుడిగా నల్లవోతుల కృష్ణ, ప్రధాన కార్యదర్శిగా ఉడుతల రమేష్, ప్రచార కార్యదర్శిగా నల్లవోతుల శ్రీశైలం ఎంపికయ్యారు. కడ్తాల్ మండల అధ్యక్షుడిగా దొరగంటి శ్రీశైలం, ఉపాధ్యక్షుడిగా నల్లవోతుల రవీందర్, ప్రధాన కార్యదర్శిగా ఉడుతల శివ, ప్రచార కార్యదర్శిగా నల్లవోతుల శ్రీను, కోశాధికారిగా కిరణ్ నియమితులయ్యారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ నాయకులు, యువకులు పాల్గొన్నారు.

# జాషువా మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు

**గ్రామ సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్**

**వెల్దండ,అక్టోబర్,08(జనసముద్రం న్యూస్)**



వెల్దండ మండల కేంద్రానికి చెందిన జంగిలి జాషువా మరణించిన విషయం తెలుసుకున్న వెల్దండ గ్రామ సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ బుధవారం మృతదేహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి అధైర్య పడకుండా, ధైర్యంగా ఉండాలని భరోసా కల్పించారు. జాషువా మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొయ్యల పుల్లయ్య, కృపానందం, గుద్దటి కిష్టల్, పసునోజు పురుషోత్తం, మసిగుండ్ల వెంకటేష్, మారేపల్లి శ్రీనివాస్, మట్ట భరత్, రేవల్లి బాలరాజు, ఈదులపల్లి ఆనంద్, దేవిద్, మట్ట మల్లేష్ తదితరులు ఉన్నారు.

# రాష్ట్రానికి రేవంత్రెడ్డి శనీలా పట్టుకున్నారు..

- కాంగ్రెస్ కు రోజులు దగ్గరపడ్డాయి..
- ఫోర్త్ సిటీలో అమరవీరుల కుటుంబాలకు కాలనీ నిర్మించాలి..
- మూడేళ్లు ఆరోపణలు చేస్తూ.. 3 రూపాయల అవినీతిని కూడా రుజువు చేయలేదు..
- కేసీఆర్ జీవితం తెరిచిన పుస్తకం..
- రేవంత్రెడ్డి కి పాలన చేతగాక డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారు..
- పంటలు కాపాడేందుకు తక్షణమే నీటిని విడుదల చేయాలి..
- మాజీ మంత్రి వర్యులు, బీ ఆర్ ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటి పర్తి జీవన్ రెడ్డి..

(జనసముద్రంన్యూస్)జగిత్యాల జిల్లా

జగిత్యాల పట్టణం లోని బీ ఆర్ ఎస్ పార్టీ కార్యాలయం తెలంగాణ భవన్ లో మాజీ మంత్రివర్యులు, బీ ఆర్ ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్ రెడ్డి, జగిత్యాల జిల్లా పరిషత్ తొలి ఛైర్పర్సన్ దావా వసంత సురేష్, బీ ఆర్ ఎస్ ఎస్ నాయకులతో కలిసి విలేకరుల సమావేశం లో మాట్లాడారు.రాష్ట్రంలో ఎల్ నినో ప్రభావం తో సాగు నీరు విద్యుత్ కొరత తో పంటలు తడి ఆరిపోయి ఇబ్బందులు ఎదుర్కొంటుంటే, ప్రణాళికలు రూపొందించి, అమలు చేయాల్సి ఉండగా రేవంత్ రెడ్డి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారు.కన్నెపల్లి నుండి నీటిని ఎతిపోసి ఉంటే,ఉత్తర తెలంగాణ, సాగు నీరు అందే అవకాశం ఉండేది..కేసీఆర్ కు ఎక్కడ పేరు వస్తుందోనని కుట్ర పూరితంగా నీటిని ఎత్తిపోతలేదు..సాగు నీరు అందించలేదు..కేసీఆర్ రైతు బిడ్డగా సాగు నీటి ప్రాజెక్టులు నిర్మించారు.2014 నుండి 7700 మెగావాట్ల విద్యుత్ నుండి 19000 మెగావాట్ల కు విద్యుత్ ఉత్పత్తి కి పెంచారు.దేవాదుల ప్రాజెక్టులో పది పంపు సెట్లు ఉంటే ఐదు మాత్రమే వినియోగిస్తున్నారు..రోజు కు 73.56 క్యూసెక్కుల నీరు చేసే అవకాశం ఉన్న.. కేవలం 38 క్యూసెక్కుల నీరు మాత్రమే ఎత్తిపోస్తున్నారు.బీ ఆర్ ఎస్ పార్టీ సభ్యులను సస్పెండ్ చేసి 22 ఏ పై చర్చ



చేసుకున్నారు.ఎన్నికల అఫిడవిట్ లో కేసీఆర్ పూర్తి ఆస్తులు పేర్కొన్నారు..కేసీఆర్ ఆస్తులకు అన్నింటికి లెక్కలు ఉన్నాయి..325 సర్వే నెంబర్ 388 ఎకరాల విస్తీర్ణత ఉంది. గూగుల్ లో వెతికిన లభిస్తుంది..సాగు విస్తీర్ణత పేరిట అధీనంలో ఉన్న వారికి నోటీస్ లు ఇచ్చి, ఇబ్బందులకు గురి చేయడం ఎందుకు..భూ భారతి అన్ని లెక్కలు మీ దగ్గరే ఉన్నాయి కదా.. కక్ష్య పూరితంగా కెసిఆర్ నోటీసులు ఇస్తామంటున్నారు అని విమర్శించారు.2009 ఎన్నికల అఫిడవిట్ లో ఆస్తులు పేర్కొన్నారు..రేవంత్ రెడ్డి నోరు మూతపడ్డది..ఆస్తుల్లో అవకతవకలు ఉంటే ఎందుకు చర్చకు పెట్టడం లేదు..కేసీఆర్ ఉద్యమ నాయకత్వంలో అమరవీరుల త్యాగాలతో తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డది..ఎర్రవల్లిలో కాదు.. హైదరాబాద్ ఫోర్త్ సిటీ లో అమరవీరుల కుటుంబాలకు కాలనీ నిర్మించాలి..రేవంత్ రెడ్డి ఏనాడు తెలంగాణ జెండా పట్టినోడు కాదు ..జైలు కెళ్ళినోడు కాదు.. మొదటి నుండి చంద్ర బాబు సంకలోనే ఉన్నాడు.కేసీఆర్, కేటీఆర్ పై రేవంత్ రెడ్డి ఆరోపణలకు సమాధానంగా ఎన్నికల అఫిడవిట్లో అన్ని వివరాలు పేర్కొన్నారు.

కెసిఆర్ జీవితం తెరిచిన పుస్తకం..

రేవంత్ రెడ్డి, ఆయన కుటుంబ సభ్యుల వేల కోట్ల అక్రమ ఆస్తుల వివరాలు మన్నె క్రిషాంక్ బయట పెట్టినా.. రేవంత్ రెడ్డి నుండి సమాధానం లేదు..మన్నె క్రిషాంక్ పై కేసు పెడితే కోర్టు మొట్టికాయ వేసింది.ప్రభుత్వానికి ఏ మాత్రం సిగ్గు,లజ్జ ఉన్న రేవంత్ రెడ్డి నైతికంగా రాజీనామా చేసి, పదవి నుండి తొలగాలి..సిట్టింగ్ జడ్జి తో విచారణ చేపట్టాలని కేటీఆర్ సవాలు విసిరితే.. రేవంత్ రెడ్డి కి విచారణ చేపట్టేందుకు ఎందుకు ధైర్యం లేదు..మొన్నటి వరకు కాళేశ్వరం పై అవినీతి ఆరోపణలు చేశారు.. ప్రాజెక్ట్ రిపోర్ట్ కూడా వచ్చింది..మేడి గడ్డ లో కేవలం ఒక బ్లాక్ లో పియర్స్ మాత్రమే రిపేర్ కు ఉన్నాయి.. మూడేళ్ల నుండి ఆరోపణలు చేస్తూ..3 రూపాయల అవినీతి అయినా రుజువు చేశావా అని రేవంత్ రెడ్డి ని నిలదీశారు.కరెంట్ ఎప్పుడూ వచ్చేది తెలుస్తలేదు.. ఎప్పుడూ పోయేది తెలుస్తలేదు..24 గంటలు కాదు కనీసం రోజుకు12 గంటలు ఇచిన చాలు..కన్నెపల్లి పంపు నుండి నీటిని ఎత్తిపో స్తే కేసీఆర్ కు ఎక్కడ పేరు వస్తాధో అని నీటిని ఎత్తిపోయడం లేదు..దేవాదుల కేవలం విద్యుత్ సరఫరా చేయలేక కేవలం ఐదు మోటర్లు మాత్రమే నడిపిస్తు 6 లక్షల ఎకరాలకు నీరు అందని పరిస్థితి ఉన్నా ఇంకా సోయి లేకపోతే ఎలా అని నిలదీశారు.భూగర్భ జలం ఇంకిపోయింది.విద్యుత్ సరఫరా లేదు..పంటలు ఎండిపోయే పరిస్థితి లో ఉన్నాయి..తక్షణమే నీటినీ విడుదల చేయాల్సిన అవశ్యకత ఉంది. ఈ పంట చేతికి రావాలంటే నీరు విడుదల చేయాలి..

తక్షణమే కన్నెపల్లి నుండి నీటిని ఎత్తిపోయాలి. రేవంత్ రెడ్డి తెలంగాణకు శని లాగ తయారు అయిండు..

కట్టిన ఇల్లు పెట్టిన పొయ్యి అందించిన రేవంత్ రెడ్డి కి పాలన చేతకావడం లేదు.ఎన్నికల ప్రణాళిక లో పేర్కొన్న హామీలు అమలు చేయాలి..క్రాప్ హాలిడే ప్రకటించి ఎకరా 20 వేలు ఇవ్వాలి..కేసీఆర్ కేటీఆర్ పై ఆరోపణలు చేసే ముందు.. నీ కింద గురిగుంజ నలుపు చూసుకో అని హితవు పలికారు.అధికారం చేతి లో ఉందని కేసులు పెడుతున్నారు.బీ ఆర్ ఎస్ నాయకుడు పై తాగిన మైఖంలో దాడి చేస్తే, పోలీసులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదు..పోలీస్ స్టేషన్ కు 50 మీటర్ల దూరంలో జరిగిన దాడిని పోలీసులు పట్టించుకోవడంలేదు..పోలీసులు శాంతి భద్రతలు కాపాడాలి..అధికారం ఏ పార్టీకి శాశ్వతం కాదు..కాంగ్రెస్ పార్టీ కి రోజులు దగ్గర పడ్డాయి..దాడులతో బీఆర్ఎస్ ను అడ్డుకోలేరు..పునరావృతం అయితే పరిస్థితుల తీవ్రంగా ఉంటాయి.. అని హెచ్చరించారు.ప్రభుత్వ భూమి వివాదంలో నిర్మాణాన్ని తొలగించి స్వాధీనం చేసుకోవాలని కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేసినా, అక్రమ దారుడు కి పోలీసులు అండగా ఉండి,అక్రమ కేసు పెట్టి నిర్బంధించారు.పోలీస్ల సంక్షేమం పై చిత్తశుద్ధి ఉంటే మూడేళ్లుగా పెండింగ్ లో ఉన్న పెట్రోల్ పంపు ఏర్పాటు చేయండి..ఎమ్మెల్యే అభివృద్ధి కోసం పార్టీ మారిన అంటాడు. ప్రభుత్వ ఆస్తులు కాపాడటం ఎమ్మెల్యే బాధ్యత కాదా.. ప్రభుత్వ ఆస్తులు నిర్వీర్యం అవుతుంటే అరికట్టడం నీ బాధ్యత కాదా..పోలీసుల అండ కావాలి కానీ పోలీసుల సంక్షేమం మాత్రం పట్టించుకోవా..అని ఎమ్మెల్యే ను నిలదీశారు..ఎస్ ఆర్ ఎస్ పి నుండి తక్షణమే నీటిని విడుదల చేయాలి.. పొట్టదశలో ఉన్న వరి పంటను రక్షించేందుకు రెండు తడులు నీటిని విడుదల చేయాలి..కన్నెపల్లి నుండి నీటిని ఎత్తిపోయాలని, రెండో పంటకు నీరు అందించాలని డిమాండ్ చేశారు.సమావేశంలో అయిల్నేని వెంకటేశ్వర రావు, వోళ్ళం మల్లేశం, అల్లాల ఆనంద్ రావు, శీలం ప్రవీణ్ కుమార్, కళ్లేపల్లి దుర్గయ్య, అల్లాల రమేష్ రావు, గాజుల రాజేందర్, రాగుల ప్రదీప్, ధర రమేష్ బాబు, జున్ను రాజేందర్, శీలం సురేందర్, రూపా రఘు, స్వామి రెడ్డి, పులి రాము, మల్లారెడ్డి,హరీష్, మామిడిపల్లి మహిపాల్, రాజి రెడ్డి, సున్నిత్ రావు పాల్గొన్నారు.

# అగ్రిగోల్డ్ బాధితుల పోరాటానికి ప్రభుత్వం స్పందించడం అభినందనీయం... ముప్పాళ్ళ నాగేశ్వరరావు

జనసముద్రంన్యూస్, అక్టోబర్ 7;

అగ్రిగోల్డ్ కస్టమర్లు, ఏజెంట్ల సమస్యల పరిష్కారం కోసం తమ అసోసియేషన్ ఆధ్వర్యంలో సుదీర్ఘకాలంగా చేస్తున్న పోరాటానికి ప్రభుత్వం స్పందించి, ఎస్పీ కార్యాలయాల్లో వివరాల నమోదు కార్యక్రమాలను చేపట్టడం అభినందనీయమని అగ్రిగోల్డ్ కస్టమర్స్ ఌ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు ముప్పాళ్ళ నాగేశ్వరరావు తెలిపారు. బాధితుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం ముందుకు రావడం పట్ల ముఖ్యమంత్రికి, ప్రభుత్వానికి అసోసియేషన్ తరపున ధన్యవాదాలు తెలిపారు.

అగ్రిగోల్డ్ కస్టమర్లు, ఏజెంట్లకు సంబంధించిన బాండ్లు, టోటల్స్, రికార్డులు తదితర వివరాలను నమోదు చేసుకునే ప్రక్రియను అధికారులు ప్రారంభించారని చెప్పారు. బాధితులు తమ వద్ద ఉన్న ఆధార్ కార్డు, బ్యాంకు కార్డు, పాస్‌పోర్ట్ సైజు ఫోటోలు, అగ్రిగోల్డ్‌కు సంబంధించిన బాండ్లు, ఇతర అవసరమైన ధ్రువపత్రాలను సిద్ధంగా ఉంచుకుని నమోదు కేంద్రాల్లో వివరాలు నమోదు చేసుకోవాలని సూచించారు. వివరాల నమోదులో ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు.

తమ అసోసియేషన్ ఆధ్వర్యంలో దాదాపు 12 ఏళ్ళుగా అగ్రిగోల్డ్ కస్టమర్లు, ఏజెంట్ల హక్కుల కోసం



పోరాటం కొనసాగిస్తున్నామని నాగేశ్వరరావు తెలిపారు. ఎన్నో ఇబ్బందులు, నిరాశల మధ్య కూడా బాధితులకు న్యాయం జరిగే వరకు పోరాటాన్ని కొనసాగించామని చెప్పారు. తమ పోరాటాన్ని ప్రభుత్వం గుర్తించి సమస్య పరిష్కారం దిశగా చర్యలు చేపట్టడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.

రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో బాధితుల సమస్యలను అధికారులకు వివరించేందుకు అసోసియేషన్ ప్రతినిధులు ఎస్పీ కార్యాలయాలను, రేంజ్ అధికారులను, సీఐలను కలిసి వివరాలు అందించనున్నట్లు తెలిపారు. విశాఖపట్నం, రాజమండ్రి, గుంటూరు, తిరుపతి, కడప తదితర ప్రాంతాల్లో సంబంధిత అధికారులను కలిసి అగ్రిగోల్డ్ బాధితుల సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్తామని చెప్పారు. కస్టమర్లు, ఏజెంట్లకు సంబంధించిన రికార్డుల నమోదు ప్రక్రియ సక్రమంగా జరిగేలా అధికారులతో సమన్వయం చేసుకుంటామని పేర్కొన్నారు.

బాధితులకు రావాల్సిన నగదు, బాండ్లకు సంబంధించిన సమస్యలు, రికార్డుల నమోదు వంటి అంశాల్లో ఇంకా కొన్ని ఇబ్బందులు ఉన్నాయని, వాటిని కూడా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామని నాగేశ్వరరావు తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చేయాలనే ఉద్దేశంతో ముందుకు సాగుతున్నారని, సమస్య పరిష్కారానికి కేబినెట్ సబ్‌కమిటీ ఏర్పాటు చేయడం కూడా సానుకూల పరిణామమని అన్నారు.

ఇన్నేళ్లుగా తమపై నమ్మకంతో పోరాటంలో భాగస్వాములైన అగ్రిగోల్డ్ కస్టమర్లు, ఏజెంట్లకు అసోసియేషన్ తరఫున కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వం ప్రారంభించిన నమోదు కార్యక్రమాన్ని బాధితులందరూ సద్వినియోగం చేసుకుని తమ వివరాలను తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని సూచించారు. మిగిలిన సమస్యలను కూడా ప్రభుత్వం త్వరితగతిన పరిష్కరించి అగ్రిగోల్డ్ బాధితులకు పూర్తి న్యాయం చేయాలని నాగేశ్వరరావు కోరారు.

# బాల్య వివాహా రహితంగా దెందులూరు

జనసముద్రం న్యూస్/ఏలూరు జిల్లా/అక్టోబర్ 7/దెందులూరు

దెందులూరు గ్రామాన్ని బాల్య వివాహ రహిత గ్రామంగా తీర్చిదిద్దుదామని మహిళా సంరక్షణ అధికారి సీహెచ్ హేమలత పిలుపునిచ్చారు.ఏలూరు జిల్లా దెందులూరు గ్రామంలో చైల్డ్ రైట్స్ అడ్వకసీ ఫౌండేషన్ (క్రాఫ్) ఆధ్వర్యంలో బాల్య వివాహ వ్యతిరేక అవగాహన కార్యక్రమం జరిగింది. జిల్లా కోఆర్డినేటర్ రొంపిచర్ల వినోద్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో హేమలత మాట్లాడుతూ... గ్రామంలో ఎవరైనా బాల్య వివాహాలు చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.పంచాయతీ కార్యదర్శి జి.కల్పన మాట్లాడుతూ... బాల్య వివాహాలపై సమాచారం తెలిస్తే చైల్డ్ హెల్ప్ లైన్ 1098, 112 లేదా పంచాయతీ కార్యదర్శి, మహిళా సంరక్షణ అధికారికి తెలియజేయాలని కోరారు.జిల్లా కోఆర్డినేటర్ వినోద్ కుమార్




మాట్లాడుతూ... బాలికలకు 18, బాలురకు 21 ఏళ్లు నిండిన తర్వాతే వివాహం చేయాలని, బాల్య వివాహం చట్టరీత్యా నేరమన్నారు.కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది రవికుమార్, ఉమామహేష్, బాలసరస్వతి, అమ్మిని పెద్దిరాజు, క్రాఫ్ సిబ్బంది ఆర్.అమరావతి, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది సోమేశ్వరరావు, డ్వాక్రా మహిళలు పాల్గొని బాల్య వివాహ వ్యతిరేక ప్రతిజ్ఞ చేశారు.

# ఇసుక లభ్యతను పెంచేందుకు మరో రెండు కొత్త ఇసుక రీచులకు అనుమతి

- ఇసుకను వెలికితీసేందుకు రెండు రీచుల కార్యకలాపాల కాలపరిమితి పొడిగింపు
- జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా

నెల్లూరు, అక్టోబర్ 7, జనసముద్రం జిల్లా ప్రతినిధి.



నెల్లూరు జిల్లాలో ఇసుక లభ్యతను మరింత పెంచి, నిర్మాణ రంగ అవసరాలకు అనుగుణంగా వినియోగదారులకు నిరంతరాయంగా ఇసుక సరఫరా చేయడంపై జిల్లా యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించిందని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల తెలిపారు.

బుధవారం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల అధ్యక్షతన జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమావేశం నిర్వహించారు.

ఈ సమావేశంలో జిల్లాలో ఇసుక లభ్యత, సరఫరా, కొత్త ఇసుక రీచుల ఏర్పాటుతో పాటు ఇప్పటికే కార్యకలాపాలు నిర్వహిస్తున్న రీచులలో మిగిలి ఉన్న ఇసుకను వెలికితీయడం తదితర అంశాలపై సమీక్షించారు.

ఇసుక లభ్యతను పెంచే చర్యల్లో భాగంగా జిల్లాలో రెండు కొత్త ఓపెన్ సెమీ-మెకనైజ్డ్ ఇసుక రీచ్లకు అనుమతి మంజూరు చేశారు. అందులో నెల్లూరు రూరల్ మండలంలోని గొల్లకందుకూరు ఇసుక రీచ్‌లో 10.046 హెక్టార్ల విస్తీర్ణంలో 1,50,690 మెట్రిక్ టన్నుల ఇసుక, దేవరపాలెం ఇసుక రీచ్‌లో 4.567 హెక్టార్ల విస్తీర్ణంలో 68,505 మెట్రిక్ టన్నుల ఇసుక అందుబాటులో ఉంది. ఈ రెండు కొత్త రీచుల ద్వారా మొత్తం 2,19,195 మెట్రిక్ టన్నుల ఇసుక అందుబాటులోకి రానుంది.

అలాగే, ఇప్పటికే కార్యకలాపాలు నిర్వహిస్తున్న అప్పరావుపాలెం- వి విరువూరు- వి సెమీ-మెకనైజ్డ్ ఇసుక రీచులలో మిగిలి ఉన్న ఇసుకను వెలికితీసేందుకు అవసరమైన అనుమతుల పొడిగింపుతో పాటు కార్యకలాపాల కాలపరిమితిని పొడిగించేందుకు కమిటీ అనుమతి మంజూరు చేసింది. అప్పరావుపాలెం- విలో 98,650 మెట్రిక్ టన్నులు, విరువూరు- విలో 1,10,413 మెట్రిక్ టన్నులు కలిపి మొత్తం 2,09,063 మెట్రిక్ టన్నుల ఇసుక మిగిలి ఉంది. ఈ పరిమాణాన్ని వెలికితీసేలా కార్యకలాపాల కాలపరిమితిని 2027, మే 31వ తేది వరకు లేదా మిగిలిన పరిమాణం పూర్తయ్యే వరకు, ఏది ముందైతే అంతవరకు పొడిగించే చర్యలు తీసుకున్నారు.

చేజర్ల మండలం పెరుమాళ్లపాడు గ్రామంలోని 7.41 ఎకరాల పట్టా భూమిలో మేట వేసిన ఇసుకను డీ-కాస్టింగ్ చేసి సరఫరా చేసేందుకు అవసరమైన అనుమతులు లభించిన నేపథ్యంలో, ఇసుక అమ్మకం ధరను మెట్రిక్ టన్నుకు రూ.182గా నిర్ణయిస్తూ జిల్లా స్థాయి ఇసుక కమిటీ ఆమోదం తెలిపింది.

జిల్లాలో ఇసుక లభ్యతను పెంచడంతో పాటు వినియోగదారులకు సులభంగా, నిరంతరాయంగా ఇసుక అందుబాటులో ఉండేలా సంబంధిత శాఖల సమన్వయంతో అవసరమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

ఈ సమావేశంలో జేసి మొగిలి వెంకటేశ్వర్లు, మైన్స్ అండ్ జియాలజీ డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాస రావు, జలవనరుల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ దేశి నాయక్, డిటిసి చందర్, కాలుష్య నియంత్రణ మండలి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అశోక్ కుమార్, డీపీఓ రామన్, పోలీస్, రెవెన్యూ, ఆర్‌డబ్ల్యూఎస్, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఈనెల 11 నుంచి మావుళ్ళమ్మ ఆలయంలో దసరా ఉత్సవాలు





## ఉత్సవాల బుక్ లెట్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే అంజిబాబు

భీమవరం అక్టోబర్ 7 జనసముద్రం పశ్చిమగోదావరి జిల్లా ప్రతినిధి

భీమవరం శ్రీమావుళ్ళమ్మ అమ్మవారి దేవస్థానంలో ఈనెల 11 నుంచి 20వ తేదీ వరకు శ్రీదేవి శరన్నవరాత్రుల మహోత్సవాలు జరుగుతాయని ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు అన్నారు. బుధవారం భీమవరం ఎమ్మెల్యే నివాసం వద్ద దసరా ఉత్సవాల బ్రోచర్ ను ఆవిష్కరించారు. అమ్మవారికి ఈనెల 11 నుంచి 20 వ తేది వరకు ప్రతిరోజు అమ్మవారికి ప్రత్యేక అలంకరణ చేస్తారని, భక్తులందరూ అమ్మవారిని దర్శించుకుని ఆశీస్సులు పొందాలన్నారు. ఆలయ ఈవో బుద్ధ మహాలక్ష్మి నగేష్ మాట్లాడుతూ 10 రోజులుపాటు అమ్మవారి ఆలయంలో దసరా మహోత్సవాలు జరుగుతాయని, భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక సౌకర్యాలను క్యూ లైన్స్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈనెల 22న అన్న సమారాధన జరుగుతుందన్నారు. ఆలయ చైర్మన్ బోండాడ నాగ భూషణం, ప్రధానార్చకులు మద్దిరాల మల్లికార్జున శర్మ, పాలకవర్గ సభ్యులు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆటల పోటీల్లో రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థినులు






జన సముద్రం న్యూస్ పల్నాడు జిల్లా ప్రతినిధి అక్టోబర్ 07

ఈ నెల 1 నుంచి 4 తేదీ వరకు కారంపూడి లోని జెడ్పీహెచ్ఎస్ లో నిర్వహించిన ఆటల పోటీల్లో విజయపురిసౌత్ లోని అంబేద్కర్ గురుకుల బాలికల పాఠశాల విద్యార్థినిలు ప్రతిభ కనబరచి రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ వాణి రాణి తెలిపారు.అండర్-19 లో సాఫ్ట్ బాల్ ,బేస్ బాల్ పోటీల్లో కావ్య,ప్రణతి ప్రియ ,ప్రియాంక,అండర్ - 17 ఘూట్కా పోటీల్లో ఎన్.ఐశ్వర్య రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు తెలిపారు.రెజ్లింగ్ పోటీల్లో 14 మంది విద్యార్థినులు,అండర్-14,17,19 విభాగం లో రగ్బీ ఎస్జీఎఫ్ పోటీల్లో 11 మంది విద్యార్థినులు రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు తెలిపారు.ఉత్తమ ప్రతిభ కనబరచిన విద్యార్థినులను ప్రిన్సిపాల్ వాణి రాణి,పిడీ మహబూబ్ బి,ఉపాధ్యాయులు అభినందించారు.

# నరసాపురం మున్సిపల్ కార్యాలయంలో ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే

నరసాపురం అక్టోబర్ 07 జనసముద్రం ప్రతినిధి



నరసాపురం మున్సిపల్ కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వ విప్, శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ కార్యాలయంలోని సిబ్బంది హాజరును పరిశీలించిన ఆయన ఎవరెవరు ఏయే విధులు నిర్వర్తిస్తున్నారనే విషయాలను నేరుగా అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ బాధ్యతాయుతంగా పనిచేయాలని సిబ్బందికి సూచించారు. పౌర సేవలు అందించడంలో ఎలాంటి అలసత్వం వహించకూడదని, ప్రజల పట్ల జవాబుదారీతనంతో వ్యవహరించాలని స్పష్టం చేశారు.

## పల్లెల అభివృద్ధి కోసమే పల్లె పండుగ







- పల్లె పండగతో గ్రామాల్లో రూపురేఖలు మార్పు
- భీమవరం మండలం లో పల్లె పండగ 3.0 లో భాగంగా పలు రోడ్లకు శంకుస్థాపనలు చేసిన ఎమ్మెల్యే అంజిబాబు

భీమవరం,అక్టోబర్ 7

జనసముద్రం పశ్చిమగోదావరి జిల్లా ప్రతినిధి

గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతులు మెరుగుపరిచి పల్లెలకు కొత్త రూపు తీసుకురావడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. బుధవారం భీమవరం మండలంలోని తోకతిప్ప, నాగిడిపాలెం, దెయ్యాల తిప్ప, కోమటితిప్ప నార్త్, రామాయణం పురం, దిరుసుమర్రు, యనమదుర్రు గ్రామంలో పల్లె పండగ 3.0 లో భాగంగా పలు రోడ్లకు శంకుస్థాపనలు, పలు సీసీ రోడ్లను ఎమ్మెల్యే అంజిబాబు ప్రారంభించారు.

**ఈ సందర్భంగా ఎమ్మెల్యే అంజిబాబు మాట్లాడుతూ**

పల్లెలు దేశానికి పట్టుకొమ్మలని, గ్రామాలు అభివృద్ధి చెందితేనే దేశం అభివృద్ధి చెందుతుందని, ఇదే నినాదంతో కూటమిప్రభుత్వం ముందుకు వెళ్తోందన్నారు. గ్రామాల అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం కీలకమని, గ్రామాలను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పల్లె పండుగ కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్తున్నామని ఎమ్మెల్యే అంజిబాబు అన్నారు. అనంతరం ఎమ్మెల్యే అంజిబాబును గ్రామస్తులు సత్కరించారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల పెద్దలు, గ్రామస్థులు, కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు వీర మహిళలు తెలుగు మహిళలు పాల్గొన్నారు.

## తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ జాయింట్ సెక్రటరీ వెంకన్నను మర్యాదపూర్వకంగా కలిసిన చల్లవాని కుంట సర్పంచ్ చందు నాయక్



జన సముద్రం న్యూస్ , నల్లగొండ, నాంపల్లి ,అక్టోబర్ 7:

తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్స్ అండ్ కాలేజీల జాయింట్ సెక్రటరీ వెంకన్న సార్‌ను చల్లవాని కుంట గ్రామ సర్పంచ్ చందు నాయక్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వెంకన్న తో ఆత్మీయంగా భేటీ అయిన చందు నాయక్ గ్రామానికి సంబంధించిన పలు అంశాలతో పాటు గిరిజన సంక్షేమం విద్యార్థుల విద్యాభివృద్ధికి సంబంధించిన విషయాలపై చర్చించారు. అనంతరం వెంకన్నను శాలువాతో సత్కరించి ఆత్మీయంగా కరచాలనం చేశారు.

ఈ సందర్భంగా చల్లవాని కుంట గ్రామ సర్పంచ్ చందు నాయక్ మాట్లాడుతూ, గిరిజన విద్యార్థుల విద్యాభివృద్ధి, సంక్షేమానికి సంబంధించిన అంశాలపై మరింత దృష్టి సారించాలని కోరినట్లు తెలిపారు.

## నూతన నాంపల్లి మండల కాంగ్రెస్ కమిటీకి అభినందనలు
## నూతన కమిటీతో నాంపల్లి కాంగ్రెస్ కు ఉత్సాహం

జనసముద్రం న్యూస్, నల్లగొండ, నాంపల్లి , అక్టోబర్ 7:

నాంపల్లి మండల కాంగ్రెస్ పార్టీ కమిటీకి నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఉపాధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు కార్యదర్శులు కార్యవర్గ సభ్యులకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కత్తి రవీందర్ రెడ్డి హృదయపూర్వక అభినందనలు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కత్తి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ నూతన కమిటీ ఏర్పాటుకు సహకరించిన మునుగోడు ఎమ్మెల్యే శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. అలాగే నాంపల్లి మండల కాంగ్రెస్ పార్టీ కమిటీ నియామక ప్రక్రియలో భాగస్వామ్యమైన నల్గొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీ పున్నం కైలాష్ నేతతో పాటు నాంపల్లి మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.



Cell : 9492187210
7402569999
Email : kailashnethatpcc@gmail.com

Jai Congress Jai Jai Congresss

DISTRICT CONGRESS COMMITTEE (DCC)
NALGONDA
#6-7-90, Shivaji Nagar, Nalgonda - 508001

Punna Kailash Netha
President

Date: 07-10-2026

In Consultation with Shri Kathi Raveendar Redd President of Nampally Mandal Munugode Assembly Constituency the Proposal for Appointment of Mandal Committee has been Approved with Immediate effect

| S NO | Mandal/Town | Committe Position | Name of The Person |
|---|---|---|---|
| 1 | Nampally | Vice President | Kalakonda Durgaiah |
| 2 | Nampally | Vice President | Mekala Ramesh |
| 3 | Nampally | General Secretary | Veeramalla Sandeep |
| 4 | Nampally | General Secretary | Damera Yadagiri |
| 5 | Nampally | General Secretary | Angirekula Pandu |
| 6 | Nampally | General Secretary | Vadlakonda Ramesh |
| 7 | Nampally | Secretary | Panaganti Venkataiah |
| 8 | Nampally | Secretary | Sudanaboina parvathalu |
| 9 | Nampally | Secretary | Erukala Nagaiah |
| 10 | Nampally | Secretary | Gundala Anjaiah |
| 11 | Nampally | Secretary | Kore Kishan |
| 12 | Nampally | Secretary | Revelli Sudhakar |
| 13 | Nampally | Executive Member | Mallepally Sudhakar Reddy |
| 14 | Nampally | Executive Member | Birudoju Yadhamma |
| 15 | Nampally | Executive Member | Ramavath Leela |
| 16 | Nampally | Executive Member | Sabbi Aruna |
| 17 | Nampally | Executive Member | Chilukuri Bixam |

District Congress Committee
Nalgonda

నూతనంగా నియమితులైన కమిటీ సభ్యులు తమకు అప్పగించిన పార్టీ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ నాంపల్లి మండల ప్రజల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేయాలని ఆయన ఆకాంక్షించారు. పార్టీని గ్రామస్థాయి నుంచి మరింత బలోపేతం చేసేందుకు నూతన కమిటీ సభ్యులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

నూతన కమిటీ సభ్యులందరికీ మరోసారి హృదయపూర్వక అభినందనలు శుభాకాంక్షలు తెలిపారు

## అమరావతి పార్టీ రాష్ట్ర కమిటీ ఏర్పాటు

జనసముద్రంన్యూస్, అక్టోబర్ 7;

అమరావతి పార్టీ నూతన కమిటీని ఏర్పాటు చేయటం జరిగింది. ఈ కమిటీలో ఏపీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నవులూరి శివారెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు శికాపల్లి శరత్ బాబు, రాష్ట్ర గౌరవ అధ్యక్షులు దేగల బాబు (జబర్దస్త్ బాబు), రాష్ట్ర జనరల్ సెక్రటరీ డొక్కా జార్జి, రాష్ట్ర జాయింట్ సెక్రటరీ దుగ్గెంపూడి నిర్మలా జ్యోతి రెడ్డి, రాష్ట్ర సలహాదారులు పుట్టి శివ బాబు (అడ్వకేట్) సభ్యులుగా ఉన్నారు.




## నేడు ఉచిత క్యాన్సర్ పరీక్షా వైద్య శిబిరం




జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల, అక్టోబర్ 7;

మాచర్ల పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో నేడు 8.10.2026 అనగా గురువారం తక్కళ్ళపాడు, గుంటూరు వారిచే లయన్స్ క్లబ్ ఆఫ్ మాచర్ల చెన్నకేశవ వారి ఆధ్వర్యంలో ఉచిత క్యాన్సర్ వైద్య శిబిరం ఏర్పాటు చేయటమైనది. ఈ శిబిరం ఉదయం 9గం.ల నుండి సాయంత్రం 4గం.ల వరకు జరుగును. మధ్యాహ్నం 2గం.ల వరకే రిజిస్ట్రేషన్ కి అవకాశం కలదు. కావున ప్రతి ఒక్కరూ ఈ సదావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరుతున్నారు. డాక్టర్ కందుల రాము, డాక్టర్ ఉడత సుమన్ ఆధ్వర్యంలో పరీక్షలు నిర్వహించబడును. మరిన్ని వివరాలకు... 9392541329 , 9542007886, 9951320963 సంప్రదించగలరు.

## ఆరో వార్డు చెన్నకేశవ కాలనీలో జరిగిన "ఇంటింటికీ తెలుగుదేశం" ప్రచార కార్యక్రమం



జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల, అక్టోబర్ 7;

మాచర్ల పట్టణంలోని 6వ వార్డు చెన్నకేశవ కాలనీలో ఇంటింటికీ తెలుగుదేశం ప్రచార కార్యక్రమం జరిగింది. మాచర్ల నియోజకవర్గం ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆదేశాల మేరకు.. ప్రతి గడప గడపకు వెళ్లి వారి సమస్యలు తెలుసుకున్నారు. ఎవరికైనా ఏమైనా సమస్యలు వచ్చాయా, అనే కాన్సెప్ట్ మీద మొత్తం తిరుగుతూ గడపగడపకి వెళ్లి ప్రతి ఒక్కరిని పలకరించి వాళ్లకున్న సమస్యలన్నీ తెలుసుకోవడం జరిగింది. ఇటువంటి ప్రోగ్రాం చేయటం ఎంతో మంచిదని వార్డు ఇన్చార్జి ఆలేటి వాసు, బూత్ ఇన్చార్జ్ నార్ల రాములు, టిడిపి నాయకులు, కార్యకర్తలు, జనసేన నాయకులు, కార్యకర్తలు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు కూటమి ప్రభుత్వం చేస్తున్న ఇటువంటి మంచి పనుల్లో ప్రతి ఒక్కరు కూడా పాల్గొనాలని కోరుకుంటున్నారని చెప్పారు.

## గోదాములోనే వైద్య విద్య.. సౌకర్యాల కోసం విద్యార్థుల ఆవేదన









(జనసముద్రం న్యూస్) ,జగిత్యాల జిల్లాబ్యూరో:

జగిత్యాల ప్రభుత్వ వైద్య కళాశాలలో చదువుతున్న విద్యార్థులు గత నాలుగేళ్లుగా కనీస సౌకర్యాలు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నాణ్యమైన విద్యకు అవసరమైన మౌలిక వసతులు, తరగతి గదులు, ల్యాబ్‌లు, రవాణా సదుపాయాలు అందుబాటులో లేవని ఆరోపిస్తున్నారు.

ప్రస్తుతం ఉన్న పరిమిత తరగతి గదులు, ల్యాబ్‌లలోనే ఐదేళ్ల వైద్య విద్యను ఎలా కొనసాగించాలో అర్థం కావడం లేదని విద్యార్థులు ప్రశ్నిస్తున్నారు. పరీక్షలు రాయడానికి కూడా తగిన సదుపాయాలు లేవని చెబుతున్నారు. కనీసం క్రీడా ప్రాంగణం కూడా ఏర్పాటు చేయలేదని వాపోతున్నారు.

**ఆసుపత్రికి వెళ్లాలన్నా ఇబ్బందులే..**

వైద్య విద్యలో భాగంగా మాతా శిశు విభాగం, క్రిటికల్ కేర్ విభాగం, ప్రభుత్వ ఆసుపత్రిలో విధులు నిర్వహించాల్సి ఉంటుందని విద్యార్థులు తెలిపారు. అయితే ప్రభుత్వ ఆసుపత్రి కళాశాల నుంచి సుమారు ఐదు కిలోమీటర్ల దూరంలో ఉండటంతో ప్రతిరోజూ అక్కడికి వెళ్లేందుకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు. విద్యార్థుల కోసం కనీస రవాణా సదుపాయాలు కల్పించాలని పలుమార్లు కోరినా బస్సులు ఏర్పాటు చేయలేదని ఆరోపించారు.

దీంతో రాకపోకల కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు.

**హాస్టల్‌లోనూ సమస్యలే..**

గర్ల్స్ హాస్టల్‌లోనూ కనీస వసతులు లేవని విద్యార్థినులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సుమారు 600 మంది విద్యార్థులకు సరిపడా మెస్ సౌకర్యం కూడా అందుబాటులో లేదని చెబుతున్నారు. తరగతి గదులు, ఇతర మౌలిక వసతులు కూడా అస్తవ్యస్తంగా ఉన్నాయని పేర్కొన్నారు.

**పలుమార్లు అధికారుల దృష్టికి..**

సమస్యలపై ఇప్పుడే నిరసనకు దిగడం లేదని, గతంలో అనేక సందర్భాల్లో ఎమ్మెల్యే, డీఎంహెచ్‌వోతో పాటు సంబంధిత అధికారులను కలిసి తమ సమస్యలను వివరించామని విద్యార్థులు తెలిపారు.

అయినప్పటికీ సమస్యలకు పూర్తిస్థాయిలో పరిష్కారం లభించలేదని వాపోయారు.

తమతో ప్రారంభమైన వైద్య కళాశాలలో అన్ని మౌలిక సదుపాయాలు అందుబాటులోకి రావాల్సి ఉండగా, తాము మాత్రం కనీస వసతుల కోసం పోరాడాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. వైద్యుడిగా ఉన్న ఎమ్మెల్యే తమ సమస్యలను అర్థంచేసుకుని తక్షణమే స్పందించాలని విద్యార్థులు కోరుతున్నారు.

వైద్య కళాశాలకు అవసరమైన తరగతి గదులు, హాస్టల్,మెస్,ల్యాబ్‌లు,రవాణా,క్రీడాసదుపాయాలను వెంటనే కల్పించాలని విద్యార్థులు డిమాండ్ చేస్తున్నారు.

## ఆమనగల్లుకు ఏసీపీ, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ మంజూరు

జనసముద్రం ప్రతినిధి పి శ్రీనివాస్



ఆమనగల్లుమండలకేంద్రానికి ఏసీపీ కార్యాలయం, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ మంజూరు కావడంతో కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించి కృతజ్ఞతలు తెలిపారు.

అనంతరం కసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఆధ్వర్యంలో ఆమనగల్లుకు ఏసీపీ కార్యాలయం, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ మంజూరు కావడం సంతోషకరమన్నారు. ఇందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి, ఎంపీ మల్లు రవికి, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికి ఆమనగల్లు ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ ప్రజాపాలనలో ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి, పరిపాలనా సౌకర్యాల కల్పనకు ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందన్నారు.

ఆమనగల్లుకు ఏసీపీ కార్యాలయం, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ రావడంతో ప్రజలకు పోలీసు సేవలు మరింత చేరువ కానున్నాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆమనగల్లు మున్సిపల్ చైర్మన్ పత్య నాయక్, కాంగ్రెస్ టౌన్ అధ్యక్షుడు అవ్వారి శివలింగం, కౌన్సిలర్ అనిత శ్రీనివాస్‌రెడ్డి, కోఆప్షన్ సభ్యుడు ఖాదర్, డీసీసీ ప్రధాన కార్యదర్శి రఘురాములు, మార్కెట్ డైరెక్టర్ వస్పుల శ్రీశైలం, ఆదివాసీ కోఆర్డినేటర్ కృష్ణ నాయక్, ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడు ఎంగలి ప్రసాద్ ఎంపీపీ విజయ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వస్పుల శ్రీకాంత్, ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండీ ఫరీద్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొండల్‌రెడ్డి, వగ్గ మహేష్, మల్లేష్ నాయక్, ఉప్ప సర్పంచ్ విజయ్ నాయక్, అమర్‌సింగ్, గాజుల శ్రీను, బాబా, అలీం, సురేష్, నాసర్, రాఘవేందర్, రహీం, కృష్ణ యాదవ్, కండె సాయి, రాజు, మహేష్, కరీం, గౌస్, రఫీ, శివ, , హరిలాల్, పరమేష్, నర్సింహ, గోపాల్, మైసయ్య, అంజాద్, తదితరులు పాల్గొన్నారు.

## అడుగంటుతున్న భూగర్భజలాలు నాంపల్లి రైతుల్లో ఆందోళన
## వర్ష భావం వెంటాడుతుంది.... రైతు ఆవేదన

జన సముద్రం న్యూస్ ၊ నల్లగొండ ၊ నాంపల్లి ၊ ၊ దేవత్ పల్లి ၊ అక్టోబర్ 7

వర్షాభావ పరిస్థితులతో నాంపల్లి మండలంలో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఆశించిన స్థాయిలో వర్షాలు లేకపోవడంతో భూగర్భజలాలు అడుగంటుతున్నాయి. బోర్లు బావుల్లో నీటి లభ్యత తగ్గుతుండటంతో సాగుప్రశ్నార్థకంగా మారుతోంది. పంటలకు నీరందకపోతే దిగుబడులు తగ్గే ప్రమాదం ఉందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

సెప్టెంబరు చివరి నాటికి నల్గొండ జిల్లాలో భూగర్భజలమట్టం 8.67 మీటర్లకు పడిపోయింది. వర్షాలు లేకపోవడంతో భూగర్భజలాలపై ఆధారపడే రైతుల సంఖ్య పెరుగుతోంది. దీంతో బోర్లపై ఒత్తిడి అధికమవుతోంది. నీటి మట్టం మరింత తగ్గితే అదనంగా బోర్లు వేయాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని రైతులు చెబుతున్నారు.

**పంటలకు నీటి కష్టాలు**

నాంపల్లి మండలంలోని పలు ప్రాంతాల్లో వర్షాధార పంటలతో పాటు బోర్లు బావుల ఆధారంగా సాగు చేస్తున్నారు. ప్రస్తుతం పొలాల్లో తేమ తగ్గిపోవడంతో పంటలను కాపాడుకోవడం రైతులకు భారంగా మారింది. సాగు ఖర్చులు ఇప్పటికే పెరిగిన నేపథ్యంలో నీటి కొరతతో పంట నష్టపోతే పెట్టుబడులు కూడా చేతికి రాకుండా పోతాయని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**యాసంగి సాగుపై ప్రభావం**

ప్రస్తుత పరిస్థితులు కొనసాగితే రానున్న యాసంగి సాగుపైనా ప్రభావం పడే అవకాశం ఉంది. నీటి లభ్యతపై స్పష్టత లేకపోవడంతో ఏ పంట సాగు చేయాలనే విషయంలో రైతులు సందిగ్ధంలో ఉన్నారు. నీటి వనరులకు అనుగుణంగా పంటల ఎంపికపై వ్యవసాయశాఖ ముందస్తు సూచనలు ఇవ్వాలని రైతులు కోరుతున్నారు.

**కరవు మండలాల ప్రకటనపై ఎదురుచూపులు**

వర్షపాతం భూగర్భజలాల పరిస్థితి పంటల నష్టాన్ని పరిగణనలోకి తీసుకుని నాంపల్లి మండలంలో క్షేత్రస్థాయి పరిశీలనచేపట్టాలని రైతులు కోరుతున్నారు. గ్రామాల వారీగా పంటల పరిస్థితి బోర్లు బావుల్లో నీటి లభ్యత సాగు విస్తీర్ణంపై అధికారులు వివరాలు సేకరించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. కరవు పరిస్థితులపై ప్రభుత్వం త్వరగా స్పష్టత ఇవ్వాలని, అవసరమైన ఉపశమన చర్యలు చేపట్టాలని రైతులు కోరుతున్నారు. వర్షాభావం మరింత ముదరకముందే నీటి వనరులు పంటల పరిస్థితిపై ముందస్తు చర్యలు చేపట్టాల్సినఅవసరంఉందనివారుపేర్కొంటున్నారు.

## నియోజకవర్గానికి తాగునీటి సరఫరాకు ఆటంకం

- ప్రధాన పంట కాలవలో కూలిన భారీ వృక్షం
- మూడు రోజులుగా పట్టించుకోని అధికారులు

నరసాపురం అక్టోబర్ 07

జనసముద్రం ప్రతినిధి ధనుంజయ్





నరసాపురం ఇసుక ర్యాంపు వద్ద ప్రధాన పంట కాలవలో భారీ వృక్షం కూలిపోవడంతో కాలవలో నీటి ప్రవాహానికి ఆటంకం ఏర్పడింది. ఈ కాలవ ద్వారా నియోజకవర్గంలోని పలు ప్రాంతాలకు సాగునీరు, తాగునీటి సరఫరా జరుగుతున్న నేపథ్యంలో, వృక్షాన్ని తొలగించకపోవడంపై స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. భారీ వృక్షం కూలి మూడు రోజులు గడుస్తున్నా సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడంపై ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. కాలవలో నీటి ప్రవాహానికి అడ్డుగా ఉన్న వృక్షాన్ని వెంటనే తొలగించి, తాగునీటి సరఫరాకు ఎలాంటి అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ప్రజలకు తాగునీరు అందించే కీలక కాలవ విషయంలో అధికారులు నిర్లక్ష్యం వహించడం ఎంతవరకు సమంజసమని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.

ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి యుద్ధప్రాతిపదికన వృక్షాన్ని తొలగించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.



## కూనవరం వైఎస్సార్‌సీపీ నాయకుడు నరసింహారావు మృతి.
## – నివాళులర్పించిన జక్కంపూడి విజయలక్ష్మి

తూర్పుగోదావరి/ సీతానగరం/ అక్టోబర్ 07/ జనసముద్రం న్యూస్ :

స్థానిక మండలంలోని కూనవరం గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకుడు, సర్పంచ్ సుంకర గంగాలక్ష్మి భర్త నరసింహారావు (52) గుండెపోటుతో బుధవారం మృతి చెందారు. ఛాతినొప్పితో ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో ఆయన కన్నుమూశారు. నరసింహారావు మృతి పట్ల వైఎస్సార్‌సీపీ రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఆయన మృతి పార్టీకి తీరని లోటని పేర్కొన్నారు. అమలాపురం పార్లమెంట్ నియోజకవర్గ పరిశీలకురాలుజక్కంపూడివిజయలక్ష్మిభౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. మృతునికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. బుధవారం రాత్రి స్వగ్రామంలో అంత్యక్రియలు నిర్వహించారు.

# బాధిత కుటుంబానికి సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేసిన బత్తుల వెంకటలక్ష్మి



**తూర్పుగోదావరి/ సీతానగరం/ అక్టోబర్ 07/ జనసముద్రం న్యూస్ :**
స్థానిక మండలంలోని కాటవరం గ్రామానికి చెందిన ఈడుపుగంటి యేసు వైద్య ఖర్చుల కోసం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణను సహాయం కోరగా, ఆయన వెంటనే స్పందించి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి రూ. 67,529 మంజూరు చేయించారు.
ఈ మేరకు బుధవారం రాజానగరంలో బాధిత కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే సతీమణి బత్తుల వెంకటలక్ష్మి సంబంధిత చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో కాటవరం గ్రామ నాయకులు, బిజెపి నాయకులు సాంబేలపు బాలయోగి, తదితరులు పాల్గొన్నారు.

# పల్లె పండుగ - 3.0 కార్యక్రమంలో ఎమ్మెల్యే కామినేని



**జన సముద్రం న్యూస్ ప్రతినిధి:పండు బాబు**
ఏలూరు జిల్లా కైకలూరు నియోజకవర్గం అక్టోబర్ 7 :ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ అస్యూరెన్స్ కమిటీ చైర్మన్ కైకలూరు నియోజకవర్గ శాసనసభ్యులు డా. కామినేని శ్రీనివాస్ పల్లె పండగ - 3.0 లో భాగంగా కైకలూరు మండలంలోని భుజబలపట్నం, గోనిపాడు, కైకలూరు వైస్సార్ కరకట్ట కాలని, గోపవరం గ్రామాలలో నూతన సీసీ రోడ్ల నిర్మాణ పనులకు భూమి పూజ చేసారు. ఈ సందర్భంగా కామినేని మాట్లాడుతు గ్రామాలల్లో నిజమైన పండగ వాతావరణం కనిపిస్తోందని గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలో కూటమి ప్రభుత్వం గ్రామాల రూపురేఖలను మార్చడమే ధ్యేయంగా రూ. 11,085 కోట్ల భారీ బడ్జెట్‌తో 'పల్లె పండుగ 3.0' అనే అద్భుతమైన కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని అన్నారు. మహాత్మా గాంధీ చెప్పినట్లు "గ్రామాలు బాగుంటేనే దేశం బాగుంటుంది". గత ఐదేళ్ల పాలనలో మన పల్లెల్లో రోడ్లు అధ్వాన్నంగా తయారై, గుంతలమయంగా మారి, కనీసం నడవడానికి కూడా వీలులేని పరిస్థితిని మనం చూశాం. వర్షాకాలం వస్తే బురద రోడ్లతో ప్రజలు పడుతున్న ఇబ్బందులను నేను స్వయంగా గమనించాను. ఆ కష్టాలన్నింటికీ ముగింపు పలకడానికే, ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా దాదాపు రూ. 11,085 కోట్ల భారీ నిధులతో గ్రామీణాభివృద్ధి పనులను చేపట్టడం జరుగుతోందని తెలిపారు. అధికారులకు మరియు కాంట్రాక్టర్లకు ఒకటే స్పష్టం చేసారు. ప్రజల సొమ్ముతో నిర్మించే ఈ రోడ్ల నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు ఖచ్చితంగా పాటించాలి. నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడే ప్రసక్తే లేదు. పనులు వేగంగా, పారదర్శకంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనమండలి సభ్యులు కమ్మిలి విఠల్ రావు, ఎన్డీఏ నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# మాచర్లలో చాకచక్యంగా స్పందించిన తహసిల్దార్ - వృద్ధుడికి అందిన న్యాయం



**జన సముద్రం న్యూస్ ,పల్నాడు జిల్లా ప్రతినిధి ,అక్టోబర్ 7:**
మాచర్ల పట్టణానికి చెందిన 60 ఏళ్లు పైబడిన మాచర్ల దానం అనే వృద్ధుడు తన రేషన్ కార్డుకు బియ్యం ఇవ్వడం లేదంటూ మంగళవారం తహసిల్దార్, మాచర్ల వారిని కలిసి వినతిపత్రం అందజేశారు.
విషయం తెలుసుకున్న తహసిల్దార్ కిరణ్ కుమార్ వెంటనే స్పందించారు. సంబంధిత రేషన్ షాపు డీలర్‌ను సిఎస్‌డిటి ద్వారా తక్షణమే తహసిల్దార్ కార్యాలయానికి పిలిపించి విచారించారు.
విచారణలో సదరు లబ్ధిదారుడి వేలిముద్ర పడకపోవడం వల్లే బియ్యం ఇవ్వలేకపోయామని డీలర్ తెలిపారు.
దీనిపై తహసిల్దార్ వెంటనే స్పందిస్తూ, సదరు వ్యక్తి వేలిముద్రను తక్షణమే అప్‌డేట్ చేయవలసిందిగా ఆదేశించారు. అంతేకాకుండా ఆలస్యం చేయకుండా అక్కడికక్కడే సదరు డ్వాక్రా గ్రూప్ డీలర్ ద్వారా వృద్ధుడికి బియ్యం పంపిణీ చేయించారు.
తహసిల్దార్ తక్షణ చర్యల పట్ల సదరు వృద్ధుడు హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు. పేదల సమస్యలపై అధికారులు ఇలా వెంటనే స్పందించడం పట్ల స్థానికులు అభినందనలు తెలుపుతున్నారు.

# కారంపూడి సూపర్ కింగ్స్ ఘన విజయం






**జన సముద్రం న్యూస్ ,పల్నాడు జిల్లా ప్రతినిధి ,అక్టోబర్ 07**
మంగళవారం ఉదయం జరిగిన మొదటి మ్యాచ్ లో కారంపూడి సూపర్ కింగ్స్ మరియు రెంటచింతల రాయల్స్ జట్ల మధ్య ఉత్కంఠభరిత పోరు జరిగింది.
ఈ మ్యాచ్ ను గోనుగుంట్ల రామ్మూర్తి టాస్ వేసి లాంఛనంగా ప్రారంభించారు.
టాస్ అనంతరం మొదట బ్యాటింగ్ చేసిన కారంపూడి సూపర్ కింగ్స్ జట్టు 19.2 ఓవర్లలో 104 పరుగులకు ఆలౌట్ అయింది.
అనంతరం 105 పరుగుల విజయ లక్ష్యంతో బరిలోకి దిగిన రెంటచింతల రాయల్స్ జట్టు, కారంపూడి బౌలర్ల ధాటికి తట్టుకోలేక 17.5 ఓవర్లలో 75 పరుగులకే కుప్పకూలింది.
దీంతో కారంపూడి సూపర్ కింగ్స్ 29 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది.
ఈ మ్యాచ్ లో అద్భుత ప్రతిభ కనబరిచిన కారంపూడికి చెందిన వీరా కు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు లభించింది. బీసీ నాయకులు బృంగ రమణ చేతుల మీదుగా వీరాకు బహుమతిని అందజేశారు.

# నరసాపురంలో అక్టోబర్ 9న ప్రత్యేక పీజీఆర్ఎస్ కార్యక్రమం
## నియోజకవర్గం ప్రజలు సద్వినియోగపరచుకోవాలని జిల్లా కలెక్టర్ పిలుపు



**నరసాపురం అక్టోబర్ 07 జనసముద్రం పశ్చిమగోదావరి జిల్లా ప్రతినిధి**
ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని, వాటిని వేగంగా పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న "ఒక నెలఒక నియోజకవర్గంనాలుగు పర్యటనలు" కార్యక్రమంలో భాగంగా నరసాపురం నియోజకవర్గ స్థాయి మూడో ప్రత్యేక పీజీఆర్ఎస్ కార్యక్రమాన్ని అక్టోబర్ 9న నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. నరసాపురం ఎంపీడీవో కార్యాలయంలో ఉదయం 9.30 గంటలకు ఈ కార్యక్రమం జరుగుతుందని పేర్కొన్నారు. జిల్లా, డివిజన్, మున్సిపల్, మండల స్థాయిలకు చెందిన అధికారులు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. నియోజకవర్గ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కారం పొందాలని కలెక్టర్ నాగరాణి విజ్ఞప్తి చేశారు.

# సౌర విద్యుత్ ఇంటికి ఆదా, దేశానికి మేలు"
## ప్రజలందరూ ప్రధానమంత్రి సూర్య ఘర్ ముఫ్త్ బిజ్లీ యోజనను సద్వినియోగం చేసుకోవాలి : యనమల మదన్మోహన్



**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ అక్టోబర్ 07**
ప్రజలుపునరుత్పాదకఇంధనాన్నివినియోగించుకోవడంతో పాటు విద్యుత్ బిల్లుల భారాన్ని తగ్గించుకునేందుకు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న "ప్రధానమంత్రి సూర్య ఘర్ ముఫ్త్ బిజ్లీ యోజన"లిను అర్హులైన ప్రతి కుటుంబం సద్వినియోగం చేసుకోవాలని టిడిపి మండల అధ్యక్షుడు యనమల మదనమోహన్ తెలిపారు.
ఈ పథకం ద్వారా గృహాల పైకప్పులపై రూఫ్‌టాప్ సోలార్ విద్యుత్ వ్యవస్థలను ఏర్పాటు చేసుకునే అవకాశం కల్పించబడుతోంది. అర్హత కలిగిన లబ్ధిదారులకు కేంద్ర ప్రభుత్వం నిబంధనల ప్రకారం సబ్సిడీ అందిస్తుంది. సోలార్ విద్యుత్‌ను ఇంటి అవసరాలకు వినియోగించుకోవడం ద్వారా నెలవారీ విద్యుత్ ఖర్చును తగ్గించుకునే అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగ పరుచుకోవాలని వరం సోలార్ పవర్ సొల్యూషన్స్ ఆథరైజ్ డీలర్స్ పేర్కొన్నారు.
మరిన్ని వివరాలకు 9000273550, 7780692003 నంబర్లను సంప్రదించగలరు
ఈ కార్యక్రమంలో టిడిపి క్లస్టర్ జయరాం బిజెపి నాయకుడు వెంకట్రామరాజు యనమల విశ్వనాథ్, పృధ్వి రాజు చింతకుంటపల్లి బాబు హాస్పిటల్ అభివృద్ధి నెంబర్ భాస్కర్ రెడ్డి శివశంకర్ తదితరులు పాల్గొన్నారు

# బాలల రక్షణకు 1098 చైల్డ్ హెల్ప్‌లైన్
## ఆపదలో ఉన్న బాలల కోసం 24 గంటలూ ఉచిత సేవలు




**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్ అక్టోబర్ 7:**
ఆపదలో, అత్యవసర పరిస్థితుల్లో ఉన్న బాలల రక్షణకు ప్రభుత్వం అందిస్తున్న 1098 చైల్డ్ హెల్ప్‌లైన్ సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని మండల విద్యాశాఖ అధికారులు వీర శేఖర్, వల్లూరు బ్రహ్మయ్య సూచించారు.
ఈ మేరకు 1098 చైల్డ్ హెల్ప్‌లైన్‌కు సంబంధించిన అవగాహన పోస్టర్‌ను వారు ఆవిష్కరించారు.
మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 24 గంటలూ అందుబాటులో ఉండే 1098 టోల్‌ఫ్రీ సేవల ద్వారా ఆపదలో ఉన్న 18 సంవత్సరాలలోపు బాలలకు అవసరమైన సహాయం, రక్షణ, సంరక్షణ అందించేందుకు చర్యలు తీసుకుంటారని తెలిపారు.
తప్పిపోయిన బాలలు, వేధింపులకు గురైన బాలలు, ఇళ్ల నుంచి పారిపోయిన బాలలు, విపత్తులు లేదా ఆపదల్లో చిక్కుకున్న బాలలు, భిక్షాటనలో ఉన్న బాలలు, బాలలను ఉపయోగించి భిక్షాటన చేయిస్తున్న సందర్భాలు, బాల కార్మికులు, బాల్య వివాహాలు, ఒంటరిగా ఉన్న బాలలు, వసతి లేదా సంరక్షణ అవసరమైన బాలలను గుర్తించినప్పుడు వెంటనే 1098కు సమాచారం అందించాలని సూచించారు.
బాలల సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా, వారి భద్రతకు సంబంధించిన సమాచారాన్ని వెంటనే చైల్డ్ హెల్ప్‌లైన్‌కు తెలియజేయడం ద్వారా వారికి సకాలంలో సహాయం అందేలా చేయవచ్చన్నారు. ముఖ్యంగాపాఠశాలలలోఉపాధ్యాయులు,విద్యార్థులు, తల్లిదండ్రులు 1098 సేవలపై అవగాహన కలిగి ఉండాలని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో ఉమెన్స్ అండ్ చైల్డ్ హెల్ప్‌లైన్ సూపర్వైజర్ సునంద, సాయి భారతి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సుబ్బరామయ్య తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి మండలం కార్యవర్గ సమావేశం మరియు జ్యోతి యాత్ర





**తూర్పుగోదావరి/ సీతానగరం/ అక్టోబర్ 07/ జనసముద్రం న్యూస్ :**
స్థానిక ముగ్గళ్ళ గ్రామంలో బిజెపి మండల కార్యవర్గ సమావేశం మండలం అధ్యక్షురాలు రాపాక వెంకటలక్ష్మి ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాని మోడీ జన్మదిన మాసోత్సవ వేడుకలు సందర్భంగా నిర్వహించిన మూనికూడలిలోని దీపోత్సవం, అంగన్వాడి సెంటర్ నందు సీమంతాలు మరియు సిబ్బంది సత్కారాలు, పాఠశాలల్లో నిర్వహించిన చిత్ర లేఖనం పోటీలు వంటి పలు కార్యక్రమాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. అలాగే రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఆసక్తి ఉన్న అభ్యర్థులు వివరాలు సేకరించడం జరిగిందని వెంకటలక్ష్మి తెలిపారు. అలాగే ఈలి లక్ష్మణరావును మండల ఉపాధ్యక్షుడుగా నియమించారు. అనంతరం సేవ సంకల్ప జ్యోతి యాత్ర కార్యక్రమం మండలం వ్యాప్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బిజెపి సీనియర్ నాయకులు ఏపీ ఆర్ చౌదరి సీతానగరం బస్టాండ్‌సెంటర్‌నుండిజెండా ఊపి ప్రారంభించారు.
ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి మట్టాడి వెంకటరమణ, జిల్లా కార్యవర్గ సభ్యులు గూడపాటి జయరామ్, మండలం ఉపాధ్యక్షురాలు మట్టాడి రామ తులసి, దాసరి సుబ్బారావు, ఖండవల్లి సాయి, మడిచర్ల మూర్తి, ఉండవల్లి రామచంద్రం, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా ఉత్పత్తులకు ప్రపంచ మార్కెట్...'
## మేడ్ ఇన్ గుడివాడ' బ్రాండ్ ఏర్పాటు చేయడమే లక్ష్యం: ఎమ్మెల్యే రాము

- **గుడివాడ ప్రజావేదికలో మున్సిపల్ ఆర్పీలు, సమైక్యల కమిటీ సభ్యులతో సమావేశమైన...ఎమ్మెల్యే రాము**
- **మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యుల నైపుణ్యాన్ని గుర్తించి ఆర్థికంగా బలోపేతం చేస్తాం...**
- **గుడివాడకు ప్రపంచ స్థాయిలో గుర్తింపు తీసుకురావడమే నా లక్ష్యం:ఎమ్మెల్యే రాము**
- **మంచి ఉత్పత్తితో పాటు బ్రాండింగ్, ప్యాకేజింగ్, మార్కెటింగ్ కూడా ముఖ్యం....**
- **అమెరికా సహా అంతర్జాతీయ మార్కెట్లకు గుడివాడ ఉత్పత్తులను పంపించే బాధ్యత నాది...**
- **మహిళల ఉత్పత్తుల తయారీకి సీఎస్ఆర్ నిధులు వినియోగిస్తాం...శిక్షణ అందిస్తాం**
- **ఫుడ్ ఇండస్ట్రీలో మహిళలకు విస్తృత అవకాశాలు...**









**జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి సుబ్రహ్మణ్యం. అక్టోబర్.07.**
మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యుల్లో ఉన్న నైపుణ్యాన్ని గుర్తించి, వారి ఉత్పత్తులకు మెరుగైన మార్కెటింగ్ సదుపాయాలు కల్పించడం ద్వారా ఆర్థికంగా మరింత బలోపేతం చేయాలని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. గుడివాడ ప్రజావేదిక కార్యాలయంలో పట్టణ పరిధిలోని మున్సిపల్ ఆర్పీలు, సమైక్యాల కమిటీ సభ్యులతో బుధవారం ఆయన సమావేశం నిర్వహించారు.
ఈ సందర్భంగా మహిళా సమైక్యల ప్రతినిధులతో ఎమ్మెల్యే రాము ముఖాముఖిగా మాట్లాడి, వారు ఎదుర్కొంటున్న సమస్యలు, ప్రస్తుతం చేపడుతున్న కార్యకలాపాలు, ఉత్పత్తుల తయారీ, విక్రయాలపై వివరాలు తెలుసుకున్నారు. మహిళల ఆర్థిక ప్రగతికి అందుబాటులో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకునేలా అవసరమైన సహకారం అందించేందుకు తాను సిద్ధంగా ఉన్నానని తెలిపారు. మహిళా సంఘాల అభ్యున్నతికి తన నుంచి ఎలాంటి సహాయం అవసరమో స్పష్టంగా తెలియజేయాలని కోరారు.
సమైక్య ప్రతినిధులు పలువురు స్వయం సహాయక సంఘాల సభ్యులు సాధించిన విజయాలను ఎమ్మెల్యేకు వివరించారు. సభ్యులు స్వయంగా తయారు చేసిన వివిధ ఉత్పత్తులను ఎమ్మెల్యే పరిశీలించి, వారి కృషిని అభినందించారు. ఉత్పత్తుల నాణ్యత, ప్యాకేజింగ్, మార్కెటింగ్ విధానాలపై కూడా చర్చించారు.
ఈ సందర్భంగా మెప్మా ఆర్పీలు తమ సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని ఎమ్మెల్యే రాముకు అందజేశారు.
ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మాట్లాడుతూ.. గుడివాడకు ప్రపంచ స్థాయిలో గుర్తింపు తీసుకురావాలన్నదే తన లక్ష్యమని అన్నారు. మహిళలు వినూత్న ఆలోచనలతో, సృజనాత్మకతతో తయారు చేసే ఉత్పత్తులను అంతర్జాతీయ మార్కెట్‌కు తీసుకెళ్లేందుకు అవసరమైన సహకారం అందిస్తానని తెలిపారు.
గుడివాడ మహిళలు తయారు చేసే ఉత్పత్తులు ప్రత్యేకమైన గుర్తింపు పొందేలా 'మేడ్ ఇన్ గుడివాడ' బ్రాండ్‌ను ఏర్పాటు చేయాలన్నది తన ఆలోచన అని చెప్పారు. మంచి ఉత్పత్తి తయారు చేయడం ఎంత ముఖ్యమో, దానికి సరైన బ్రాండింగ్, ప్యాకేజింగ్, మార్కెటింగ్, విక్రయ వ్యవస్థను ఏర్పాటు చేయడం కూడా అంతే ముఖ్యమని పేర్కొన్నారు.
ప్రత్యేకంగా ఫుడ్ ఇండస్ట్రీలో మహిళలకు విస్తృత అవకాశాలు ఉన్నాయని, వాటిని సద్వినియోగం చేసుకుని స్వయం ఉపాధితో పాటు మరికొందరికి ఉపాధి కల్పించే స్థాయికి ఎదగాలని పిలుపునిచ్చారు.
ఈ సమావేశంలో టౌన్ లెవెల్ ఫెడరేషన్ అధ్యక్షురాలు వేమూరి ప్రతిమ , సీ.ఎం.ఎం బసవేశ్వర రావు, గుడివాడ టిడిపి అధ్యక్షుడు పంద్రాజు సాంబయ్య, టిడిపి నాయకులు లింగం ప్రసాద్, మజ్జాడ నాగరాజు, పొట్లూరి కృష్ణారావు,కార్యదర్శి అంజమ్మ, ఆకునూరి కుమారి, యాస్మిన్, మెప్మా సీవోలు, ఆర్పీలు, పిఎల్ఎఫ్ కమిటీ ఆఫీస్ బేరర్స్, పలువురు స్వయం సహాయక సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# ఈనెల 22న చిన అమిరంలో ఉచిత కంటి వైద్య శిబిరం :-ఎమ్మెల్యే అంజిబాబు



**భీమవరం అక్టోబర్ 7 జనసముద్రం పశ్చిమగోదావరి జిల్లా ప్రతినిధి**

ఈనెల 22వ నుంచి 26వ తేదీన వరకు భీమవరం మండలం చిన అమిరం గ్రామంలో ఉచిత కంటి పొర చికిత్స శిబిరాన్ని నిర్వహించడం అభినందనీయమని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. భీమవరం ఎమ్మెల్యే నివాసం వద్ద బుధవారం కంటి వైద్య శిబిరం పోస్టర్ ను ఆవిష్కరించారు. గొట్టుముక్కల వెంకటరాజు (తాతారాజు) జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు, శంకర నేత్రాలయ కంటి వైద్య శాల ఆధ్వర్యంలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. ఈ శిబిరాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# బుదరాళ్ల పంచాయతీలో కొత్తగా వేసిన బిటి రోడ్ల ప్రారంభోత్సవం



**జిల్లా ఇంచార్జి జన సముద్రం న్యూస్ తేది అక్టోబర్ 7**

అల్లూరి జిల్లా కొయ్యురు బిటి రోడ్డు ప్రారంభించిన సందర్బంగా కొయ్యూరు మండల ప్రధాన కార్యదర్శి తోట దొరబాబు కోపరేటివ్ చైర్మన్ సుమర్ల సాంబశివ మాట్లాడుతూ

కొయ్యూరు మండలం బుదరాళ్ల పంచాయతీ ప్రధానమంత్రి జన్మాన్ గ్రామ చడక్ యోజన పథకం ద్వారా అడవి తల్లి బాట పేరుతో బాలరేవుల నుంచి లోయలపాలెం మీదుగా కూనుకూరు.వరకు నాలుగు కిలోమీటర్లు మూడు కోట్ల మూడు లక్షల రూపాయలు నిధులతోకూనుకూరు నుంచి పోకల పాలెం వరకు 3.30 కిలోమీటర్లు రెండు కోట్ల 78 లక్షలు రూపాయలతో గోధుమ లంక వరకు 3.54 కిలోమీటర్లు. మూడు కోట్ల 42 లక్షలు కోట్ల రూపాయల నిధులతో కూటమి ప్రభుత్వం సీఎం చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సారథ్యంలో పల్లెల్లో బీటీ రోడ్లు నిర్మాణం చేయబడటం జరుగుతుంది గత వైసిపి అధికారంలో ఉన్న ఐదు సంవత్సరాలు కూడా బుదరాళ్ల పంచాయతీలో గమేళా సిమెంట్ కూడా వేయలేని పరిస్థితి కూటమి గవర్నమెంట్ వచ్చిన రెండు సంవత్సరాల్లో పంచాయతీ మొత్తం బీటీ రోడ్లతో పంచాయితీ పరుగులు పెడుతుంది ఈ కార్యక్రమంలో పాల్గొన్న కూటమి నాయకులు మండల ఉపాధ్యక్షు గాం రమాదేవి. క్లస్టర్ ఇంచార్జ్ బోనంగి సత్యవతి.

బిజెపి మహిళ నాయకులు లోకుల అచ్యుతవాణి .కూనిశెట్టి చంద్రరావు.బీజేపీ కొర్ర త్రినాథ్. మాజీ వార్డు సభ్యుడు సాగిన సంజీవ్. యూనిట్ ఇంఛార్జి లు గాలి చిన్నారావు. లోతా సింహాచలం. అల్లు బాలరాజు . సురేష్. గ్రామ కమిటీ అధ్యక్షులు పొట్టిక అర్జున్. గాలి శేఖర్ పంచాయతీ ప్రజలు మహిళలు పాల్గొన్నారు

# పెండింగ్ సమస్యలు పరిష్కరించాలి



**జనసముద్రం న్యూస్,గాజువాక,విశాఖపట్నం,అక్టోబర్8,**

పెండింగ్ సమస్యలు పరిష్కరించాలి జివిఎంసి లో ఉన్న అన్ని రంగంలో విధులు నిర్వహిస్తూ చనిపోయిన/ రిటైర్మెంట్ అయినా/ దీర్ఘకాలికంగా అనారోగ్యం పాలైన వారి స్థానంలో వారి కుటుంబ సభ్యులకు ఉద్యోగం ఇవ్వాలని కోరుతూ జివిఎంసి కమిషనర్ కు వినతి పత్రం నిన్నటి రోజు సమర్పించిన జివిఎంసి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ సిఐటియు నేతలు నేడు చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ కు జివిఎంసి జోనల్ వార్డుల కార్మికుల రిటైర్మెంట్ & డెత్ లిస్టులు అందజేశారు. పి.వి. రెడ్డి (గౌరవ అధ్యక్షులు) తుట్టా నూకరాజు (అధ్యక్షులు) గొలగాని అప్పారావు, జే ఆర్ నాయుడు, (ఉపాధ్యక్షులు) ఈ. ఆదినారాయు (యూజీడి సెక్రెటరీ) నక్క నాగరాజు (గాజువాక జోన్ కమిటి అధ్యక్షులు) వెంకట్రావు (వాటర్ సెక్షన్ కార్యదర్శి ) అందజేశారు. ఈరోజు గాజువాక 68 వ వార్డు అక్కిరెడ్డిపాలెం పారిశుద్ధ్యం కార్మికుల విస్తృత సమావేశం ఏర్పాటు చేసి గొలగాని అప్పారావు మాట్లాడుతూ గాజువాక, అగనంపూడి 110 మంది రిటైర్మెంట్ & డెత్ పోస్టు భర్తీ కోసం కార్మికులు ఎదురు చూస్తున్నారు అలాగే జి ఓ ఆర్ టి నెంబర్ 1615 అమలు చేయాలని 12వ పి ఆర్ సి ప్రకటించాలని కొనియాడారు లక్ష్మణరావు, అప్పన్న, పద్మ, తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి స్వాగతం పలికిన :-ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి



**నెల్లూరు, అక్టోబర్ 7, జనసముద్రం జిల్లా ప్రతినిధి.**

ఢిల్లీ పర్యటనకు విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి బుధవారం ఢిల్లీ విమానాశ్రయంలో సాదరంగా స్వాగతం పలికారు. కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ ఆధ్వర్యంలో న్యూఢిల్లీలోని తాజ్ మహల్ హోటల్‌లో నిర్వహించనున్న '31వ సీఐఐ పార్టనర్‌షిప్ సమ్మిట్ 2026 కర్టెన్ రైజర్' కార్యక్రమంలో గౌరవ అతిథిగా పాల్గొనేందుకు ముఖ్యమంత్రి ఢిల్లీకి చేరుకున్నారు. అక్టోబరు 8న గురువారం ఉదయం 11:45 గంటలకు జరిగే ఈ కార్యక్రమంలో కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీ పీయూష్ గోయల్ తో కలిసి ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు పాల్గొననున్నారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో పారిశ్రామిక అభివృద్ధి, పెట్టుబడుల అవకాశాలు, అభివృద్ధి లక్ష్యాలపై ముఖ్యమంత్రి తన అభిప్రాయాలను పంచుకోనున్నారు. అలాగే రాష్ట్ర అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై చర్చించేందుకు ముఖ్యమంత్రి పలువురు కేంద్ర మంత్రులతో భేటీ కానున్నారు.

# 22వ రోజు కొనసాగిన గ్రామ రెవెన్యూ సహాయకుల నిరసన



**తూర్పుగోదావరి/ సీతానగరం/ అక్టోబర్ 07/ జనసముద్రం న్యూస్ :**

గ్రామ రెవెన్యూ సహాయకులు తమ న్యాయమైన డిమాండ్ల సాధనకై చేపట్టిన సహాయ నిరాకరణ ఉద్యమం 22వ రోజుకు చేరింది. జీతాల పెంపు, నామినీల పర్మనెంట్, ప్రమోషన్ కోటా 30% నుండి 70%కి పెంపు, కారుణ్య నియామకాల కొనసాగింపు మరియు అనధికార విధుల రద్దు వంటి కోరికలతో వీఆర్ఏలు చేపడుతున్న ఈ శాంతియుత నిరసన శిబిరానికి స్థానిక మండల గ్రామ రెవెన్యూ అధికారులు వచ్చి సంపూర్ణ సంఘీభావం తెలిపారు.

ఈ సందర్భంగా విఆర్ఓల సంఘ నాయకులు మాట్లాడుతూ పెరిగిన నిత్యావసర ధరల కాలంలో 10,500 జీతంతో కుటుంబాలను పోషించడం ఎంతో కష్టమని, వీఆర్ఏల డిమాండ్లు నెరవేర్చదగినవేనని పేర్కొన్నారు.

నామినీలుగా ఉన్నవారిని పర్మనెంట్ చేయకుండా కాలయాపన చేయడం సరికాదని, ప్రభుత్వం వెంటనే స్పందించి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. త్వరలోనే వీఆర్ఏలకు ప్రభుత్వం నుండి మంచి శుభవార్త వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో వీఆర్వోల సంఘ అధ్యక్షులు బాబురావు, నాయకులు రమేష్, వెంకట్రావు, అఖిల్, గంగరాజు, చిన్న,లక్ష్మి తదితర విఆర్ఓలు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న ఎగువ శోభ పంచాయతీ జనసేన కార్యదర్శి కొర్ర మోహన్ చంద్ర

**- రోడ్డుపక్కన దొరికిన రూ.30 వేల విలువైన సెల్‌ఫోన్‌ను యజమానికి అప్పగింత**

**- నిజాయితీకి నిదర్శనంగా నిలిచిన జనసేన నాయకుడు.. అభినందించిన ఫోన్ యజమాని**



**అనంతగిరి జనసముద్రం న్యూస్ అక్టోబర్ 07**

ప్రస్తుత కాలంలో రోడ్డుపై విలువైన వస్తువు కనిపిస్తే సొంతం చేసుకోవాలనే ఆలోచన చేసే వారు కొందరు ఉంటారు. అయితే తనకు చెందని వస్తువు ఎంత విలువైనదైనా అది సొంతం కాదని, దాన్ని అసలైన యజమానికి తిరిగి అందించాలనే ఆలోచనతో వ్యవహరించిన ఎగువ శోభ పంచాయతీ జనసేన పార్టీ కార్యదర్శి కొర్ర మోహన్ చంద్రతననిజాయితీతోమానవత్వాన్నిచాటుకున్నారు. అరకు వెళ్లే ప్రధాన రహదారి మార్గంలో సుమారు రూ.30 వేల విలువైన సెల్‌ఫోన్ రోడ్డుపక్కన పడి ఉండటాన్ని అటుగా వెళ్తున్న కొర్ర మోహన్ చంద్ర గమనించారు. వెంటనే ఆ సెల్‌ఫోన్‌ను తీసుకున్నప్పటికీ, దాన్ని తన వద్ద ఉంచుకోవాలనే ఆలోచన చేయకుండా అసలైన యజమానికి ఎలా చేరవేయాలనే దానిపై దృష్టి పెట్టారు. ఫోన్‌కు ఎవరైనా కాల్ చేస్తారేమోనని ఎదురుచూస్తూ, వచ్చిన కాల్‌కు స్పందించి ఫోన్ యజమానితో మాట్లాడారు. అనంతరం సెల్‌ఫోన్ తనదేనని నిర్ధారించుకున్న యజమానిని తన సొంత గ్రామమైన బీసుపురం గ్రామానికి పిలిపించి, ఎలాంటి ఆలస్యం చేయకుండా ఆ ఫోన్‌ను అతని చేతుల్లో పెట్టారు. తన విలువైన సెల్‌ఫోన్ తిరిగి దొరకడంతో ఆనందానికి గురైన యజమాని కొర్ర మోహన్ చంద్రకుప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ రోజుల్లో ఇలాంటి నిజాయితీ, మానవత్వం చాలా అవసరమని, ఫోన్‌ను తనకు తిరిగి అందించినందుకు ఆయనను అభినందించారు.

పార్టీ సేవల్లోనూ ముందుండే మోహన్ చంద్ర కొర్ర మోహన్ చంద్ర కేవలం ఈ ఘటనతోనే కాకుండా, జనసేన పార్టీ కార్యక్రమాల్లోనూ చురుకుగా పాల్గొంటూ పార్టీ కోసం సేవలు అందిస్తున్నారు. జనసేన పార్టీ అనంతగిరి మండల అధ్యక్షుడు చిట్టం మురళి నాయకత్వంలో, మండలంలోని పార్టీ కార్యక్రమాలు, ప్రజా సమస్యలు, పార్టీ బలోపేతానికి సంబంధించిన కార్యక్రమాల్లో మోహన్ చంద్ర తన వంతు బాధ్యతను నిర్వర్తిస్తూ వస్తున్నారు. పార్టీ సిద్ధాంతాలతో పాటు వ్యక్తిగత జీవితంలోనూ నిజాయితీ, బాధ్యత, మానవత్వాన్ని పాటించడం ద్వారా జనసైనికులు ప్రజలకు ఆదర్శంగా నిలవాలని మోహన్ చంద్ర చేసిన ఈ సంఘటన మరోసారి చాటి చెప్పింది. నాయకత్వం ఇచ్చే మార్గదర్శకత్వంతో ప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న మోహన్ చంద్ర, తనకు దొరికిన విలువైన వస్తువును యజమానికి తిరిగి అందించడం ద్వారా "జనసేన అంటే ప్రజా సేవ.. ప్రజా సేవ అంటే మానవత్వం" అనే భావనకు నిలువెత్తు ఉదాహరణగా నిలిచారు. విలువైన సెల్‌ఫోన్‌ను తన వద్ద ఉంచుకోకుండా, యజమానిని గుర్తించి స్వయంగా పిలిపించి అప్పగించిన కొర్ర మోహన్ చంద్ర నిజాయితీని పలువురు అభినందిస్తున్నారు. పార్టీ కార్యకర్తగా మాత్రమే కాకుండా, ఒక మంచి మనిషిగా సమాజానికితనవంతుబాధ్యతను నిర్వర్తించారంటూ స్థానికులు ప్రశంసిస్తున్నారు.

నిజాయితీగా జీవించడం.. అవసరంలో ఉన్నవారికి అండగా నిలవడం.. ప్రజలకు సేవ చేయడం ఇదే నిజమైన మానవత్వమని ఈ ఘటన మరోసారి నిరూపించింది.

# కే యూ డి ఓరాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచిన ఈస్ట్ వుడ్ స్కూల్ విద్యార్థులు..!

## స్వర్ణ, రజత పతకాలతో సత్తా చాటిన విద్యార్థులు అభినందించిన ఎమ్మెల్యే కాకర్ల సురేష్




**నెల్లూరు, అక్టోబర్ 7, జనసముద్రం జిల్లా ప్రతినిధి.**

వింజమూరు కలిగిరి మండలం బొమ్మరాజు చెరువు గ్రామంలోని ఈస్ట్ వుడ్ స్కూల్ విద్యార్థులు రాష్ట్రస్థాయి కేయు డి ఓ పోటీల్లో అద్భుత ప్రతిభ కనబరిచి పతకాలు సాధించారు. అనకాపల్లి జిల్లా పరవాడ గ్రామంలో సెప్టెంబర్ 18 నుంచి 20వ తేదీ వరకు నిర్వహించిన కే యు డి ఓరాష్ట్రస్థాయి పోటీల్లో వివిధ విభాగాల్లో పాల్గొన్న విద్యార్థులు తమ ప్రతిభా పాటవాలను ప్రదర్శించి పాఠశాలకు, కలిగిరి మండలానికి మంచి పేరు తీసుకొచ్చారు.

ఈ పోటీల్లో 10వ తరగతి విద్యార్థులు సిహెచ్. అఖిలేష్, ఎం. నిఖిల్ ఆర్యలు స్వర్ణ పతకాలు సాధించగా, 10వ తరగతి విద్యార్థి కె. నితీష్, 9వ తరగతి విద్యార్థి కె. సాయి లోకేష్‌లు రజత పతకాలు సాధించారు.

విద్యార్థులు సాధించిన విజయాన్ని పురస్కరించుకొని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ వారిని ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థుల కృషి, పట్టుదల, క్రమశిక్షణను ప్రశంసిస్తూ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. అనంతరం విజేతలైన విద్యార్థులకు తమ చేతుల మీదుగా పతకాలను బహూకరించి అభినందనలు తెలిపారు.

**ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మాట్లాడుతూ,**
విద్యతో పాటు క్రీడల్లోనూ విద్యార్థులు రాణించడం అభినందనీయమని,క్రీడలువిద్యార్థుల్లోఆత్మవిశ్వాసం , క్రమశిక్షణ, పట్టుదల,నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని పేర్కొన్నారు.

గ్రామీణ ప్రాంత విద్యార్థులు రాష్ట్రస్థాయిలో ప్రతిభ చాటడం గర్వకారణమని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఈస్ట్ వుడ్ స్కూల్ కరస్పాండెంట్ పి. మధుబాబు, అకడమిక్ డీన్ పి.లోకేష్ బాబు గారు, వ్యాయామ ఉపాధ్యాయులు షేక్ హుస్సేన్ భాషా తదితరులు పాల్గొని విజేతలైన విద్యార్థులను అభినందించారు.

# గూడూరు యువతకు సువర్ణావకాశం అక్టోబర్ 9న మెగా జాబ్ మేళా..

## మెగా జాబ్ మేళా పోస్టర్ విడుదల..




**నెల్లూరు, అక్టోబర్ 7, జన సముద్రం జిల్లా ప్రతినిధి**

మెగా జాబ్ మేళాకు సంబంధించిన పోస్టర్‌ను నారాయణ కళాశాల మేనేజ్మెంట్ సెక్రటరీ వై.వినయ్ కుమార్, డైరెక్టర్ డా.కె.విశ్వక్సేన రెడ్డి,ప్లేస్‌మెంట్ ఆఫీసర్ డాక్టర్ డి.రాజేష్ రెడ్డి, బ్లూ ఓషన్ ప్రైవేటు లిమిటెడ్ నాగేంద్రబాబు విడుదల చేశారు.

గూడూరు ప్రాంత యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు శుక్రవారం 9న గూడూరులో మెగా జాబ్ మేళా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

గూడూరులోని నారాయణ ఇంజనీరింగ్ కాలేజీలో ఉదయం 10 గంటలకు మెగా జాబ్ మేళా ప్రారంభమవుతుంది. ఈ జాబ్ మేళాలో 7 ప్రముఖ కంపెనీల ద్వారా సుమారు 700 ఉద్యోగ అవకాశాలు అందుబాటులోఉండనున్నాయి.

బ్లూస్టార్, డైకిన్, ప్రీమియర్, OJI, మెక్ వేన్, పిహెచ్, కె ఎసతదితర కంపెనీలలో శ్రీసిటీ / నాయుడుపేట ప్రాంతాల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నారు. ఎంపికైన అభ్యర్థులకు అర్హత, ఉద్యోగాన్ని బట్టి నెలకు రూ.16,500 నుంచి రూ.20,000 వరకు జీతం అందించే అవకాశాలు ఉన్నాయి.అర్హతలు: 10వ తరగతి, ఇంటర్మీడియట్, ఐ ఐటిఐ,డిప్లొమా, డిగ్రీ, బి టీచ్ పూర్తి చేసిన అభ్యర్థులు ఈ జాబ్ మేళాకు హాజరుకావచ్చు. ఉద్యోగార్థులు విద్యార్హత సర్టిఫికెట్లు మరియు ఆధార్ కార్డు తప్పనిసరిగా వెంట తీసుకురావాలని నిర్వాహకులు సూచించారు.

ఈ కార్యక్రమంలో కె.మోహన్, ఎం.శ్రీలత,నవీన రాజు,సాయి కిరణ్, అనిల్, అస్గార్,భాను ప్రకాశ్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# మార్కాపురం చెరువు కట్ట రోడ్డును ఆధునాతనంగా అభివృద్ధి చేయాలి

## జిల్లా కేంద్రానికి ప్రధాన ముఖద్వారమైన రహదారిపై ప్రత్యేక దృష్టి సారించాలి: డా. షేక్ మహబూబ్ వలి

**మార్కాపురం, అక్టోబర్ 7 (జన సముద్రం న్యూస్)**

మార్కాపురం జిల్లా కేంద్రంగా ఏర్పడినప్పటికీ పట్టణానికి ప్రధాన ముఖద్వారంగా ఉన్న చెరువు కట్ట రోడ్డు రూపురేఖలు ఇప్పటికీ మారకపోవడం విచారకరమని కాంగ్రెస్ పార్టీ నాయకులు డా. షేక్ మహబూబ్ వలి అన్నారు. ఒంగోలు వైపు నుంచి మార్కాపురం పట్టణంలోకి ప్రవేశించే ఈ ప్రధాన రహదారిని ఆధునాతన పద్ధతుల్లో అభివృద్ధి చేసి, పట్టణానికి ప్రత్యేక ఆకర్షణగా తీర్చిదిద్దాలని ఆయన డిమాండ్ చేశారు.



ప్రభుత్వాలు మారుతున్నా, రాజకీయ నాయకులు మారుతున్నా మార్కాపురం పట్టణంలోని అనేక సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించడం లేదని ఆయన పేర్కొన్నారు.

పట్టణ అభివృద్ధికి అవసరమైన మౌలిక వసతులపై స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు.

ప్రస్తుతం చెరువు కట్ట రోడ్డుపై ఎక్కడికక్కడ గుంతలు ఏర్పడి వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ద్విచక్ర వాహనాలు, ఆటోలు, ఇతర వాహనాల రాకపోకలకు ఇబ్బందులు కలుగుతున్నాయని, ప్రమాదాల ముప్పు కూడా ఉందన్నారు. ప్రజల రాకపోకలకు కీలకమైన ఈ రహదారిని కేవలం తాత్కాలిక మరమ్మతులతో కాకుండా శాశ్వత ప్రాతిపదికన ఆధునిక ప్రమాణాలతో నిర్మించాలని కోరారు.

**డా. షేక్ మహబూబ్ వలి ప్రధాన డిమాండ్లు:**
చెరువు కట్ట రోడ్డును ఆధునాతన పద్ధతిలో పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసి, రహదారికి ఇరువైపులా దేశం కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరుల విగ్రహాలతో పాటు ప్రముఖ జాతీయ నాయకుల విగ్రహాలను ఏర్పాటు చేయాలి.

కాలువ గట్టుపై ఉన్న ప్రధాన రహదారిని కూడా ఆధునిక పద్ధతుల్లో అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా నిధులు కేటాయించాలి.

మార్కాపురం చెరువులోని ముళ్లకంపలను తొలగించి, చెరువు పరిసరాలను సుందరీకరించి పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేయాలి.

మార్కాపురం జిల్లా కేంద్రానికి అవసరమైన మౌలిక వసతుల అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక రూపొందించి నిధులు కేటాయించాలి.

వెనుకబడిన ప్రాంతమైన మార్కాపురం జిల్లా కేంద్రాన్ని సుందరమైన, అభివృద్ధి చెందిన పట్టణంగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని డా. షేక్ మహబూబ్ వలి కోరారు. చెరువు కట్ట రోడ్డు అభివృద్ధితో పాటు చెరువు సుందరీకరణ, పర్యాటక అభివృద్ధికి సమగ్ర ప్రణాళిక రూపొందించాలని కాంగ్రెస్ పార్టీ తరపున ఆయన డిమాండ్ చేశారు...

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం

గురువారం,అక్టోబర్ ,08,2026

# పేదల పక్షపాతిగా ఎస్ ఆర్ శంకరన్ సేవలు చిరస్మరణీయం జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల

## కలెక్టరేట్లో ఘనంగా ఎస్ ఆర్ శంకరన్ వర్ధంతి వేడుకలు

**నెల్లూరు, అక్టోబర్ 7, జనసముద్రం జిల్లా ప్రతినిధి.**

నెల్లూరు పేదల పక్షపాతిగా, ప్రజా సంక్షేమానికి అంకితభావంతో విశేష సేవలందించి నెల్లూరు జిల్లాలో చెరగని ముద్ర వేసిన కలెక్టర్ ఎస్ ఆర్ శంకరన్ వర్ధంతి వేడుకలను బుధవారం కలెక్టరేట్లోని ఎస్ ఆర్ శంకరన్ సమావేశ మందిరంలో ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల మాట్లాడుతూ, జిల్లా కలెక్టర్గా ఎస్ ఆర్ శంకరన్ అందించిన సేవలు వెలకట్టలేనివన్నారు. పేదలు, అణగారిన వర్గాల సంక్షేమం కోసం నిబద్ధతతో పనిచేసిన ఎస్ ఆర్ శంకరన్ దేశంలోనే గొప్ప అధికారిగా ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారని పేర్కొన్నారు. ఆయన సేవా దృక్పథం, ప్రజల పట్ల ఆయనకున్న బాధ్యత, అంకితభావం తమలాంటి ఎందరో అధికారులకు స్ఫూర్తి, మార్గదర్శకమని తెలిపారు.

ఎస్ఆర్శంకరన్ స్ఫూర్తితో జిల్లాలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన విద్యా వసతి వికాసం కార్యక్రమాన్ని మరింత ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రభుత్వ వసతి



గృహాల్లో విద్యార్థులకు మెరుగైన వసతి, విద్యా వాతావరణం, అవసరమైన సౌకర్యాలు కల్పించి వాటిని ఆదర్శ వసతి గృహాలుగా తీర్చిదిద్దడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని తెలిపారు.

విద్యా వసతి వికాసం కార్యక్రమంలో భాగంగా పరిశ్రమల శాఖ ద్వారా దాతలు అందించిన సుమారు రూ.11.50 లక్షల విలువైన 55 ఇంచుల సైజు 20 సోనీ బ్రావియా ఎల్ఈడీ టీవీలను జిల్లాలోని 20 ప్రభుత్వ వసతి గృహాలకు ఈ సందర్భంగా కలెక్టర్ అందజేశారు. ఈ టీవీలు వసతి గృహాల్లోని విద్యార్థులకు విద్యాపరమైన, విజ్ఞానపరమైన కార్యక్రమాలను అందుబాటులోకి తీసుకురావడంలోఉపయోగపడతాయని తెలిపారు.

ఎస్ ఆర్ శంకరన్ వంటి మహనీయుల సేవా స్ఫూర్తిని కొనసాగిస్తూ, పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య, మెరుగైన వసతి సౌకర్యాలు అందించేందుకు జిల్లాలో 155 ప్రభుత్వ హాస్టళ్ళ రూపురేఖలు మార్చేందుకు విద్యా వసతి వికాసం కార్యక్రమాన్ని చేపట్టినట్లు కలెక్టర్ తెలిపారు.

విద్యార్థుల సంక్షేమం, వసతి గృహాల అభివృద్ధి కోసం చేపట్టిన విద్యా వసతి వికాసం కార్యక్రమంలో దాతలు, పరిశ్రమలు, స్వచ్ఛంద సంస్థలు భాగస్వాములు కావాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ప్రభుత్వ వసతి గృహాల్లో చదువుతున్న విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు సమాజంలోని అన్ని వర్గాల సహకారం అవసరమని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు, జిల్లా రెవెన్యూ అధికారి విజయ్ కుమార్, పరిశ్రమల శాఖ జీఎం శ్రీధర్ బాబు, బీసీ సంక్షేమ శాఖ అధికారి వెంకట లక్ష్మమ్మ, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి శోభారాణి, గిరిజన సంక్షేమ శాఖ అధికారి సుజాత తదితరులు పాల్గొన్నారు.

# పరిశుభ్రతతో గ్రామాల్లో ఆరోగ్యం పదిలం

**జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి సుబ్రహ్మణ్యం. అక్టోబర్.07.**

పరిశుభ్రతతో గ్రామాల్లో ఆరోగ్యం పదిలంగా ఉంటుందని ఎంపీడీఓ ఎండీ ఇమ్రాన్ తెలిపారు. మండల కేంద్రంలో బుధవారం నిర్వహించిన స్వచ్ఛపదం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. మండలంలోని గ్రామాల్లో నిర్వహించే స్వచ్ఛపదం వలన పరిశుభ్రత ఏర్పడి ప్రజల ఆరోగ్యానికి దోహదపడుతుందన్నారు. మంచినీటి పథకం వద్ద తాగునీటి పరిశుద్ధతపై తీసుకున్న చర్యల్లో ఎంపీడీఓ ఇమ్రాన్ పాల్గొన్నారు. అనంతరం పిచ్చి మొక్కల తొలగింపు పనుల్లో స్వయంగా ఆయన





పాల్గొని అందర్నీ ఆకట్టుకున్నారు. మండలంలో ప్రతి బుధవారం నిర్వహించే స్వచ్ఛపదం కార్యక్రమాన్ని ఆయా గ్రామాల్లో కార్యదర్శులు తమ సిబ్బందితో విజయవంతంగా నిర్వహించారని ఎంపీడీఓ ఇమ్రాన్ తెలిపారు.

కార్యక్రమంలో గ్రామ పంచాయితి కార్యదర్శి ఏజేఎల్ నరసింహారావు, శానిటరీ ఇన్స్పెక్టర్ పవన్కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

# వరి పంటకు ప్రత్యామ్నాయంగా పామ్ ఆయిల్ సాగు అత్యధిక ఆదాయానికి మార్గం







**గోకవరం జనసముద్రం న్యూస్ అక్టోబర్ 7:**

ఆయిల్ పామ్ తోటల విస్తరణ మహోత్సవంలో భాగంగా గోకవరం మండలం గోకవరం గ్రామంలో బుధవారం పామ్ ఆయిల్ మొక్కలు నాటే కార్యక్రమాన్ని గ్రామానికి చెందిన రైతు కొత్తలవీరఅప్పారావు వరిపొలంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఉద్యాన అధికారి పి రిని మాట్లాడుతూ పామ్ ఆయిల్ సాగుకు ఈ గ్రామంలో అన్ని అనుకూలతలు ఉన్నాయని వరితో పోలిస్తే పామ్ ఆయిల్ కు వాతావరణ మార్పుల నుండి గాని ఇతర సమస్యలు గాని చాలా తక్కువని రైతులకు అత్యధిక ఆదాయం అందించడంలో పామ్ ఆయిల్ పంట ముందు వరుసలో ఉందని తెలిపారు. వరికి ప్రత్యామ్నాయంగా పామ్ ఆయిల్ పంట వేసుకొని అధిక ఆదాయం సాధించాలని పిలుపునిచ్చారు. రైతులు చురుకుగా ముందుకు వచ్చి ఉద్యానశాఖ సిబ్బంది ద్వారా మరియు పతంజలి ఆయిల్ పామ్ కంపెనీ సిబ్బంది ద్వారా అవగాహన పొంది తోటలు వేస్తున్నారని తెలిపారు. రెండు వేల ఇరవై ఆరు ఇరవై ఏడు సంవత్సరంలో గ్రామంలో యాభై ఎకరాలు మండల పరిధిలో నూట డెబ్బై హెక్టార్లలో పామ్ ఆయిల్ పంటను వరికి ప్రత్యామ్నాయంగా వేశారని తెలిపారు. పతంజలి సంస్థ ప్రాంతీయ నిర్వాహకులు ఎ ఎస్ ప్రకాష్ మాట్లాడుతూ రైతులు సకాలంలో ఎరువులు అందించి మంచి దిగుబడులు సాధించాలని పామ్ ఆయిల్ అందరి రైతులకు అనువైన పంట అని సుదూర ప్రాంతాల్లో ఉన్న రైతులు కూడా అత్యధిక సంఖ్యలో దిగుబడులు సాధించి విజయవంతం అయ్యారని ఈ పంటకు చీడపీడల బెడద చాలా తక్కువని తెలిపారు. అదేవిధంగా నంది డ్రిప్ ఇరిగేషన్ సంస్థ ప్రతినిధి డ్రిప్ రాయితీ ప్రాముఖ్యత ద్వారా తోటకు ఎరువులు పెట్టుట వలన ఉపయోగాలను మరియు అంతర పంటల సాగు గురించి వివరించారు. కార్యక్రమంలో గోకవరం సహకార సంఘం డైరెక్టర్ వీర అప్పారావు ఉద్యాన విస్తరణ అధికారి సాయి కుమార్ గ్రామ ఉద్యాన సహాయకురాలు మౌనిక పతంజలి ఫుడ్స్ లిమిటెడ్ సీనియర్ క్షేత్ర అధికారి డి ఎస్ శ్రీనివాస్ క్షేత్ర అధికారి తరుణ్ సత్య సాయి రామరాజు పామ్ ఆయిల్ కంపెనీ సిబ్బంది డి మహేష్ బి రామకృష్ణ మరియు అధిక సంఖ్యలో గ్రామ పామ్ ఆయిల్ రైతులు పాల్గొన్నారు.

# హరిత రాయబారులకు చెత్తను అందించాలి

**జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి సుబ్రహ్మణ్యం. అక్టోబర్.07.**

ప్రతి కుటుంబం తడి చెత్తను ప్రత్యేకంగా బిన్లో ఉంచాలని గ్రామ కార్యదర్శి ఏజేఎల్ నరసింహారావు తెలిపారు. ఈ విషయమై ఆయన గ్రామాఖ్య సంఘాల మహిళా ప్రతినిధులతో సమావేశం నిర్వహించి పోస్టర్లను ఆవిష్కరించారు. పొడి చెత్తను ప్రత్యేకంగా బ్యాగ్లో నిల్వ చేయాలన్నారు. తడి చెత్తను ప్రతిరోజూ హరిత రాయబారికి అందించాలన్నారు. పొడి చెత్తను హరిత రాయబారికి ఇవ్వకుండా, స్వచ్ఛ రథం వచ్చినప్పుడు మాత్రమే అందించాలని చెప్పారు. శానిటరీ వ్యర్థాలను ప్రత్యేకంగా కాగితంలో చుట్టి హరిత రాయబారికి అందించాలని తెలిపారు. ప్రత్యేక శ్రద్ధ వహించాల్సిన వ్యర్థాలను కోరారు. చెత్తను రోడ్లపై, కాలువల్లో లేదా బహిరంగ





ప్రదేశాల్లో వేయకుండా గ్రామ పంచాయతీ సూచించిన విధానంలోనే నిర్వహించాలన్నారు. కేటాయించిన టీమ్లు తమ ప్రాంతంలో ఏ పని వచ్చినాటీమ్గా సమన్వయంతో పనిచేయాలన్నారు. వ్యక్తిగతంగా కాకుండా కేటాయించిన టీమ్ బాధ్యతగా పనిని పూర్తి చేయాలన్నారు. అప్పగించిన పనిలో పురోగతి, ఎదురవుతున్న సమస్యలు, ప్రజల స్పందన, పని పూర్తయిన వివరాలను ఎప్పటికప్పుడు గ్రామ పంచాయితి అభివద్ధి అధికారికి తెలియజేయాలని ఆదేశించారు. గ్రామ పంచాయతీ పరిధిలో ఘన వ్యర్థాల నిర్వహణలో భాగంగా 'తడి చెత్తకు బిన్ పొడి చెత్తకు బ్యాగ్' విధానాన్ని ప్రతి కుటుంబంలో అమలు చేయడానికి ప్రజల్లో విస్తత స్థాయిలో అవగాహన కల్పించవలసి ఉందని కార్యదర్శిదర్శి నరసింహారావు తెలిపారు.

# ప్రభుత్వ తీరుకు నిరసనగా వీఆర్ఏల అర్ధనగ్న ప్రదర్శన

**జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి సుబ్రహ్మణ్యం. అక్టోబర్.07.**

గ్రామరెవిన్యూ సహాయకులకోర్కెలు నెరవేర్చకుండా తాత్సారం చేస్తున్న ప్రభుత్వ వైఖరికి నిరసనగా బుధవారం గుడ్లవల్లేరు తహసీల్దార్ కార్యాలయం ఎదుట చేస్తున్న సమ్మెలో వీఆర్ఏలు అర్ధనగ్న ప్రదర్శన చేశారు.

22రోజులుగా సమ్మె చేస్తున్నా...పట్టించుకోని సర్కార్ మొండి తీరుకు నిరసనగా ఉద్యమాన్ని మరింత ఉధతం చేస్తామని వీఆర్ఏల సంఘ గుడ్లవల్లేరు మండల అధ్యక్షుడు ఉడుముల రవికుమార్, ఆ సంఘ నాయకులు చార్లెస్, కిరణ్,




ఫైజుల్లా, ఆదర్శ్ హెచ్చరించారు.

# మాచర్లలో పట్టణంలోని మండాది రోడ్ లో "నగరవనం" ప్రారంభం

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల, అక్టోబర్ 7:**





మాచర్ల పట్టణ శివారులోని మండాది వెళ్ళే రోడ్ సమీపంలో ఏర్పాటు చేసిన "నగరవనం" బుధవారం ప్రారంభమైంది. ఏపీ డిప్యూటీ సీఎం కొణిదెల పవన్కల్యాణ్ వర్చువల్గా నగరవనాన్ని ప్రారంభించగా, పల్నాడు డీఎఫ్వో (ఎస్ఎఫ్) కె. అశోక్కుమార్ ప్రత్యక్షంగా నగరవనాన్ని ప్రారంభించారు.

అనంతరం అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి ఆయన మొక్కలు నాటారు.

**ఈ సందర్భంగా పల్నాడుడీఎఫ్వో కె.అశోక్కుమార్ మాట్లాడుతూ.**

పట్టణ ప్రాంతాల్లో పచ్చదనాన్ని పెంపొందించడంతో పాటు ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించడమే నగరవనాల ప్రధాన ఉద్దేశ్యమన్నారు. మాచర్ల పట్టణ ప్రజలకు మండాది సమీపంలోని "నగరవనం" అందుబాటులోకి రావడం వల్ల ప్రకృతితో మమేకమయ్యే అవకాశం కలుగుతుందని తెలిపారు. నగరవనంలో మొక్కల సంరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. నగరవనాలు పట్టణాల్లో పర్యావరణ సమతుల్యతను కాపాడటంతో పాటు ప్రజలకు స్వచ్ఛమైన గాలి, ప్రశాంతమైన వాతావరణాన్ని అందించడంలో దోహదపడతాయని అధికారులు తెలిపారు. ప్రజలు నగరవనాన్ని వినియోగించుకోవడంతో పాటు, మొక్కల సంరక్షణలో భాగస్వాములు కావాలని కోరారు. పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో అవగాహన పెంచేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సత్తెనపల్లి ఎఫ్ఆర్వో (ఎస్ఎఫ్) ఎం. యోగేశ్వరరెడ్డి, ఎఫ్ఆర్వో విజయలక్ష్మి, ఎఫ్ఎస్ఓ షేక్ మస్తాన్వలి, ఎఫ్బీఓ బి. వెంకటేశ్వరరావు, బీజేపీ మాచర్ల మాజీ కన్వీనర్, బీఎల్ఏ-1 నాసరయ్య జి, అటవీశాఖ సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో మొక్కలు నాటారు.

# రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ



**జనసముద్రం న్యూస్ /ఏలూరు జిల్లా/అక్టోబర్ 7/ ద్వారకాతిరుమల**

గోపాలపురం మండలం సంజీవపురం గ్రామ పంచాయతీలో బుధవారం పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు ముఖ్య అతిథిగా పాల్గొని రైతులకు పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా రైతుల భూ హక్కులకు భరోసా కల్పిస్తూ, సమస్యలు పరిష్కరించి అర్హులైన ప్రతి రైతుకు సంక్షేమ ఫలాలు అందేలా కృషి చేస్తున్న ఎమ్మెల్యేకు రైతులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు, అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామ ప్రజలు, రైతులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ ఉద్యోగులకు నియామక పత్రాలు అందజేసిన ఎమ్మెల్యే

**జన సముద్రం న్యూస్/ఏలూరుజిల్లా అక్టోబర్ 7/ద్వారకాతిరుమల**



ద్వారకాతిరుమల మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన అంగన్వాడీ టీచర్లు, సహాయకులుగా ఎంపికైన అభ్యర్థులకు నియామక పత్రాలను బుధవారం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు అందజేశారు. నల్లజర్ల క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆయన పత్రాలు అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... చిన్నారుల ఆరోగ్యం, విద్య, పోషణలో అంగన్వాడీ సిబ్బంది పాత్ర కీలకమన్నారు. లభించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని అంకితభావంతో పనిచేసి ప్రజల మన్ననలు పొందాలని సూచించారు. కార్యక్రమంలో రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్, మండల తెదేపా అధ్యక్షుడు లంకా సత్యనారాయణ, ఏఎంసీ ఛైర్మన్ యద్దనపూడి బ్రహ్మరాజు, జంగారెడ్డిగూడెం ఐసీడీఎస్ సీడీపీవో బ్యూలా, మాజీ జడ్పీటీసీ దేవరపల్లి వీరాస్వామి చౌదరి, మండల ప్రధాన కార్యదర్శి మట్టపర్తి రూపేష్కుమార్, వాణిజ్య విభాగ అధ్యక్షుడు ఇమ్మడి రత్నాజీ, నియోజవర్గ ఐటీడీపీ అధ్యక్షులు కొత్తపల్లి భరత్, మండల ఐటిడిపి ఏపూరి కిషోర్, సూపర్వైజర్ మేరీ, గ్రామ పార్టీ అధ్యక్షులు చిలుకూరి విశ్వేశ్వరరావు, ద్వారకాతిరుమల గ్రామ పార్టీ అధ్యక్షుడు పాకనాటి శేషుబాబు, తుంగా శివ, పదిలం రాజు తదితరులు పాల్గొన్నారు.

# దసరాకు కొండలమ్మ మహా అన్నసమారాధనకు విరాళాలకు ఆహ్వానం.



**జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి సుబ్రహ్మణ్యం. అక్టోబర్.07.**

మండలం వేమవరం గ్రామంలో వెంచేసిన శ్రీ కొండలమ్మ అమ్మవారి దేవస్థానంలో శ్రీ దేవి శరన్నవరాత్రుల సందర్భంగా ఈ నెల 18వ తేదీన జరుగు మహా అన్నసమారాధనకు ధన, వస్తువుల రూపేణా విరాళాలను ఆహ్వానిస్తున్నట్లు దేవస్థాన చైర్మన్ ఈడే వెంకట విష్ణు మోహన్రావు, ఈఓ ఆకుల కొండలరావు కోరారు. బుధవారం మహా అన్నసమారాధన నిమిత్తం గుడివాడ వాస్తవ్యులు రాజులపాటి లక్ష్మీ నారాయణ 10కట్టల బియ్యం సమర్పించారు. వారిని చైర్మన్ మోహన్, ఈఓ కొండలరావు సత్కరించి ప్రసాదం అందజేశారు. ఈ మహా అన్నసమారాధనకు ధన, వస్తువుల రూపేణా విరాళాలను సమర్పించే దాతలు తప్పనిసరిగా రశీదు తీసుకోవలసిందిగా కోరారు.

# భక్తుల సంతృప్తిలో ద్వితీయ స్థానంలో చిన వెంకన్న క్షేత్రం

**జనసముద్రం న్యూస్/ ఏలూరు జిల్లా/ అక్టోబర్ 7/ ద్వారకాతిరుమల**

రాష్ట్రంలోని ఏడు ప్రధాన దేవాలయాల్లో భక్తుల సేవలపై సీబీటీ సర్వేలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామివారి ఆలయం రెండో ర్యాంకు సాధించింది. గత నెల 4 నుంచి ఈ నెల 4 వరకు 50,800 మందికి ఫోన్ చేయగా 582 మంది స్పందించారు. వీరిలో 398 మంది పాజిటివ్ గా స్పందించారు. స్పందన రేటు 1.15 శాతం. అక్టోబర్ లో 71.9 శాతం స్కోర్ తో ద్వారకాతిరుమల రెండో స్థానంలో నిలిచింది. విజయవాడ 72.4 శాతంతో మొదటి స్థానంలో, సింహాచలం 68.1 శాతంతో మూడో స్థానంలో ఉన్నాయి. దర్శనం, తాగునీరు, ప్రసాదం, పారిశుద్ధ్యం అనే నాలుగు అంశాలపై ఈ సర్వే నిర్వహిస్తున్నారు. ప్రసాదం రుచి-నాణ్యతకు 74.2 శాతం, దర్శన సంతృప్తి 72.3 శాతంగా నమోదైంది.



ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి క్షేత్రం.

# ఘనంగా దొడ్డిపట్ల ముద్దు బిడ్డ

## గంగుల రామాంజనేయులు పుట్టినరోజు వేడుక



**జనసముద్రం న్యూస్ ప్రతినిధి : పండుబాబు**
**ఏలూరు జిల్లా కైకలూరు నియోజకవర్గం అక్టోబర్ 7:**

కైకలూరు మండలం దొడ్డిపట్ల గ్రామంలో ఫీల్డ్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న గంగుల రామాంజనేయులు పుట్టినరోజు వేడుకలో కేక్ కట్ చేసి పై అధికారి ఏపీవో శరణ్ కుమార్ కి తినిపించడం జరిగింది. శరణ్ కుమార్ మాట్లాడుతూ రామాంజనేయులు వృత్తి పట్ల బాధ్యతగా ఉంటాడు గ్రామంలో ప్రజలతో ప్రజానాయకులతో మంచి స్వభావంగా మెలిగే వ్యక్తిని, ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని కోరుకుంటున్నాను అని తెలిపారు. కార్యక్రమంలో టిఎ రాజేష్, బీ ఎఫ్ టి అనిల్, కె ఏసేబు, కె సుదర్శన్, కె బెంజిమెన్,టి మరియమ్మ,వి పండు బాబు మరియు మిత్రులు పాల్గొని రామాంజనేయులు కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL / 2021 / 16151 for Queries Contact us @ 94941 84136,
janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb / janasamudram